01ATP12FF_01ATP12FF.qxd 12-01-2023 PM 11:16 Page 1

అనంతపురం/శ్రీ సత్యసాయి
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
శుక్రవారం 13 జనవరి 2023 పేజీలు : 04

రాష్ట్రం అభివృద్ధి పథంలో నడవాలంటే జగనన్నతోనే సాధ్యం

- గడపగడపకు కార్యక్రమంలో ఎమ్మెల్యే మాలగుండ్ల శంకర్‌నారాయణ

వృద్ధురాలిని సమస్యలు తెలుసుకుంటున్న ఎమ్మెల్యే

సంక్షేమ పథకాల కరపత్రాలు అందచేస్తున్న ఎమ్మెల్యే

గోరంట్ల, జనవరి 12 ప్రభాతవార్త

పట్టణంలోని 4వవార్డు కూరగాయలమార్కెట్, పెద్దమజీద్, తదితర ప్రాంతాల్లో గురువారం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఎమ్మెల్యే మాలగుండ్ల శంకర్‌నారాయణ పాల్గొన్నారు. ఇందులో భాగంగా 4వవార్డులో ప్రజలు ఆయనను శాలువాతో సత్కరించి ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా రాష్ట్రాభివృద్ధికి పెద్దపీట వేస్తూ ప్రజలకు సంక్షేమ పథకాలు అందచేస్తున్న ఏకైక ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అని ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలు అందుతున్నాయా లేదా అంటూ ప్రజల సమస్యలను అధికారులతో సత్వర పరిష్కారం చేస్తూ ప్రతి ఇంటికి వెళ్లి జగనన్నను మరోసారి ఆశీర్వదించాలని ఆయన కోరారు.

ఈ కార్య క్రమంలో మేజర్ సర్పంచు సరోజానాగేనాయక్, మండల కన్వీనర్ లక్ష్మీనరసప్ప, మార్కెట్‌యార్డువైస్‌చైర్మన్ నూర్‌మహమ్మద్, పట్టణ కన్వీనర్ ధనుంజయరెడ్డి, ఎంపిపి ప్రమీలమూర్తి, వైస్‌ఎంపిపి నాగభూషణంరెడ్డి, సెంట్రల్‌బ్యాంకు డైరెక్టర్ పాటూరి శంకర్‌రెడ్డి, జిల్లా కో ఆప్షన్ మెంబర్ డాక్టర్ బాష, ఎంపిడిఒ రఘునాథగుప్తా, మండల కో ఆప్షన్ సభ్యులు జబ్బార్, షేక్‌కార్పోరేషన్ డైరెక్టర్ ఫకృద్దిన్, మేదర శంకర, స్థానిక వార్డు సభ్యులు సుబాన్‌సాబ్, రంగారెడ్డి, చిట్టా తులసికుమార్, అతావుల్లా, ఇదయతుల్లా, మిక్చర్ కృష్ణారెడ్డి, నరసింహారెడ్డి (సమర), సర్పంచులు అశ్వర్థరెడ్డి, ఆంజనేయులు, గంగప్ప, శ్రీరాములు, ప్రభాకర్‌రావు, ముసలరెడ్డి, నర్సిరెడ్డి, వాసునాయక్, మండల అధికారులు, సచివాయం సిబ్బంది, వాలంటీర్లు, వైసిపి నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలను ప్రజల ముంగిటకు చేరవేయుటలో వైకాపాకే సాధ్యం

- ఇచ్చిన హామీలు పూర్తి చేయడం సియం జగన్‌కే సాధ్యం - ఎమ్మెల్యే డాక్టర్ పివి సిద్దారెడ్డి

ఎమ్మెల్యేకు గజమాలతో స్వాగతం పలుకుతున్న దామవాండ్లపల్లి గ్రామ ప్రజలు, లబ్దిదారులకు పథకాల పత్రాలు ఇచ్చి వివరిస్తున్న ఎమ్మెల్యే

నల్లచెరువు, జనవరి 12, ప్రభాతవార్త:

మండల పరిధిలోని కే.పూలకుంట, దామవాండ్లపల్లి గ్రామాల నందు గురువారం కదిరి ఎమ్మెల్యే డాక్టర్ పివి సిద్దారెడ్డి గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఎమ్మెల్యే సిద్దారెడ్డికు గ్రామ ప్రజలు, ప్రజా ప్రతినిధులు పూలమాలలతో , హారతులతో స్వాగతం పలికారు. ఎమ్మెల్యే గ్రామంలో గల ప్రతి గడపను వెళుతు ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి చేపట్టిన సంక్షేమ పథకాల గురించి అడిగి తెలుసుకున్నారు. ఎమ్మెల్యే సిద్దారెడ్డి గ్రామంలో గల సమస్యలను తెలుసుకొని అక్కడే గల ప్రభుత్వ అధికారులతో మాట్లాడి పరిష్కరించదగ్గ సమస్యలను పరిష్కరించారు. సత్వరమే పరిష్కారం కాని సమస్యలను పైఅధికారులతో మాట్లాడి త్వరతగతిన పరిష్కరించే విధంగా ఆదేశించారు. ఈ క్రమంలో ఎమ్మెల్యేకు వచ్చిన కొన్ని సమస్యలు షాన్వీ అనే చిన్నారి క్యాన్సర్ సమస్యతో బాధపడుతుంటే ఎమ్మెల్యే సిద్దారెడ్డి సిమ్స్ హాస్పెటల్‌కు రెఫర్ చేసి మెరుగైన వైద్య అందించాలని డాక్టర్‌లకు సూచించారు. పొజీషన్ సర్టిఫికెట్ ఇప్పించాలని ఎమ్మెల్యేను కోరగా అర్హత కలిగిన ప్రతి ఒక్కరికీ ఇల్లు మంజూరు చేస్తాము కాబట్టి అవసరం ఉన్న ప్రతి ఒక్కరికీ పొజీషన్ సర్టిఫికెట్ ఇవ్వాలని విఆర్ఓను ఆదేశించారు. సిమెంట్ రోడ్డు వేయించాలని ఎమ్మెల్యేను కోరగా ఎక్కడ అవసరమో గుర్తించి ఎస్టిమేట్ సిద్ధం చేయాలని ఇంజనీరింగ్ అసిస్టెంట్‌ను ఆదేశించారు. విద్యుత్ ఫోల్ అదనంగా కావాలని ఎమ్మెల్యేను కోరగా సంబంధిత విద్యుత్ ఇంజినీర్‌తో మాట్లాడి అదనపు ఫోల్స్‌ను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు కే.పూలకుంట గ్రామ సచివాలయంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందన్నారు. జగనన్న రాష్ట్రంలో ఒక వైపు సంక్షేమము మరొకవైపు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని దేశంలోనే రోల్‌మోడల్‌గా తీర్చిదిద్దారన్నారు. గ్రామ, వార్డు సచివాలయ వ్యవస్థను తీసుకొచ్చి వాలంటీర్‌ల ద్వారా సంక్షేమ పథకాలను నిజమైన లబ్దిదారుని ఇంటి వద్దకే చేరవేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి రమణారెడ్డి, జెడ్పిటిసి విశ్వనాథ్‌రెడ్డి, వైస్ ఎంపిపి నారాయణస్వామి, బిసి కార్పోరేషన్ స్టేట్ డైరెక్టర్ డాక్టర్ శంకర్, సర్పంచ్ యూసఫ్, ఎంపిటిసి భాస్కర్‌రెడ్డి, రఫీ, బిసి కార్పోరేషన్ డైరెక్టర్‌లు దశరథ రామయ్య నాయుడు, సర్పంచ్‌లు రమణారెడ్డి, ఉత్తన్న, సమీవుల్లా, హైటెక్ రమణ, పోరెడ్డి వెంకట్‌రెడ్డి, కోఆప్షన్ బట్టి హైదర్‌వలి, బిసి సెల్ అధ్యక్షులు రాజప్ప, డైరెక్టర్‌లు ఆదిమూర్తి, నాసు నరసింహులు, మాజీ సర్పంచ్ రవికుమార్‌రెడ్డి, అక్బర్, నాగభూషణయాదవ్, గోవిందరెడ్డి, వెంకటస్వామి, శ్రీధర్‌రెడ్డి, మాజీ ఎంపిటిసి రమణ, మాజీ టెంపుల్ చైర్మెన్ ఆనంద్‌రెడ్డి, బిసి సెల్ లక్ష్మీపతి యాదవ్, హరినాథ్‌రెడ్డి, సిద్ద ఆదెప్ప, దొడ్డప్ప, గౌరమ్మ, వాలంటీర్‌లు, వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

న్యూట్రీషనల్ హ్యాబిటేషన్ ఏర్పాటుకు చర్యలు తీసుకోండి

- జిల్లా కలెక్టర్ బసంత్‌కుమార్

వీడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ బసంత్‌కుమార్

శ్రీసత్యసాయిజిల్లా, జనవరి 12, ప్రభాతవార్త ప్రతినిధి:

శ్రీసత్యసాయి నూతన జిల్లాలో న్యూట్రీషనల్ హ్యాబిటేషన్ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు జిల్లా కలెక్టర్ బసంత్‌కుమార్ సూచించారు. గురువారం విజయవాడ నుండి స్థిరమైన అభివృద్ధి లక్ష్యాలు (ఎస్‌డిజి గోల్స్) ఆరోగ్యం మరియు స్త్రీ శిశుసంక్షేమం, వివిధ ప్రభుత్వ పథకాల అమలు, స్కూల్ ఎడ్యుకేషన్, పిఆర్‌అండ్‌ఆర్‌డి తదితర అంశాలపై అన్నిజిల్లా కలెక్టర్లు, సంయుక్త కలెక్టర్లతో చీఫ్ సెక్రెటరీ డా.జవహర్ రెడ్డి నిర్వహించిన వీడియోకాన్ఫరెన్స్ నందు పుట్టపర్తి కలెక్టరేట్ నుండి జిల్లా కలెక్టర్ బసంత్ కుమార్, డిఆర్‌ఓ కొండయ్య, పలు శాఖల అధికారులు పాల్గొన్నారు. ఇందులో జిల్లాలో ప్రభుత్వ పథకాలు, కార్యక్రమాల అమలు సజావుగా చేపడతున్నట్లు కలెక్టర్ వివరించారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం అధికారులను ఉద్దేశించి కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో బాల్యవివాహాలు అరికట్టేందుకు తగిన చర్యలు తీసుకోవాలని సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. ఉపాధి హామీ పథకం క్రింద జిల్లాకు కేటాయించిన లక్ష్యాన్ని చేరుకునేందుకు కృషి చేయాలని డ్వామా అధికారులను ఆదేశించారు. సుస్థిర సమగ్రాభివృద్ధి లక్ష్యాలను పూర్తి స్థాయిలో చేరుకునేందుకు సంబంధిత శాఖల అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ సూచించారు.

రీ సర్వే పనులు వేగవంతం...

జిల్లాలో వైఎస్ఆర్ జగనన్న శాశ్వత భూహక్కు, భూరక్ష పథకం క్రింద రీసర్వే పనులను వేగవంతంగా పూర్తి చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ బసంత్ కుమార్ వివరించారు. గురువారం విజయవాడ సిసిఎల్ఎ కార్యాలయం నుండి రీసర్వే, మ్యుటేషన్స్, తదితర అంశాలపై ఆయా జిల్లాల కలెక్టర్లతో సిసిఎల్ఎ స్పెషల్ చీఫ్ సెక్రెటరీ జి.సాయి ప్రసాద్ నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ నందు శ్రీసత్యసాయి జిల్లా నుండి కలెక్టర్ బసంత్‌కుమార్, సంయుక్త కలెక్టర్ టి.ఎస్.చేతన్, డిఆర్‌ఓ కొండయ్య, సర్వేఆఫ్ ల్యాండ్‌రికార్డ్స్ ఎడి రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, వైఎస్ఆర్ జగనన్న భూ హక్కు, భూరక్ష పథకం క్రింద రెండవ విడతో 28 గ్రామాలను ఎంపిక చేయగా, రెండు గ్రామాల్లో 13వ నోటిఫికేషన్ విడుదల చేయడం జరిగిందన్నారు. అలాగే 23 గ్రామాల్లో గ్రాండ్ టు థింగ్ ప్రక్రియ చేపడుతున్నామని, మరో 5 గ్రామాల్లో ల్యాక్టరైజేషన్ ప్రక్రియను చేపడుతున్నట్లు తెలిపారు. ఆయా గ్రామాల్లో రీ సర్వే పనులను మార్చిలోపు త్వరితర గతిన పూర్తి చేసేందుకు అన్ని విధాల చర్యలు తీసుకుంటున్నామని తెలియజేశారు. జిల్లాలో మొదటి విడతలో 26 గ్రామాల్లో రీ సర్వే పూర్తి చేయడం జరిగిందని తెలిపారు.

నేనున్నానని....మీకేం కాదని..!

- బీదలకు నీడ..బాధితులకు తోడు..! - ఆయన సేవలు అజరామరం

సీవీ రమణారెడ్డి

తాడిపత్రి, ప్రభాతవార్త

ఆపదలో ఆదుకునే ఆప్తుడు, బాధను పంచుకునే బంధువు, సలహాలనిచ్చే సన్నిహితుడు, మేలుకోరే మిత్రుడు, ధైర్యాన్నిచ్చే భరోసాలా ప్రస్తుతం ఎవరైనా ఉన్నారంటే యాడికి, పెద్ద పప్పూరు, తాడిపత్రి మండలాల్లో వెంటనే గుర్తొచ్చే పేరు సీవీ రమణారెడ్డి. పేదలకు అత్యవసర మైన విద్య, వైద్యం చేరువచేయ డానికి, మానసిక ప్రశాంతతను చేకూర్చే ఆధ్యాత్మిక కార్యక్రమాల నిర్వహణకు, ఆలయాల నిర్మాణాలకు, సంస్కృతి సాంప్రదా యాల విస్తరణకు, ఉపాధి అవకాశాల కల్పనకు ఆయన చేస్తున్న కృషి అజరామరం. అవసరమైన వారికి ఆపన్నహస్తంగా, సామాన్యులు కూడా నాయకులుగా ఎదగడానికి ఊతమందించే ఉదాత్త వ్యక్తిత్వమున్న వ్యక్తి సీవీ రమణారెడ్డి అని అందరూ చెప్పుకుంటుంటారు. సామాజిక సేవకులకు 13 ఏళ్లుగా ఆదర్శంగా నిలుస్తున్న సీవీ రమణారెడ్డిపై స్ఫూర్తిదాయక కథనం.

సీవీఆర్ సేవలు..బాధితులకు దివిటీలు..!

రాయలచెరువు పరిసర 18 గ్రామాల ప్రజలు పూర్తి స్థాయి ఉచిత వైద్యం అందక ఇబ్బందులకు గురవుతున్న విషయాన్ని గుర్తించి ప్రభుత్వ ఆసుపత్రి నిర్మాణానికి అవసరమైన బహిరంగ మార్కెట్‌లో రూ. 2.5 కోట్ల విలువైన 50 సెంట్ల స్థలాన్ని ఉచితంగా అందజేసి ఉచిత వైద్యాన్ని పేదలకు చేరువ చేస్తున్నారు. అంగన్‌వాడీ కేంద్రానికి రూ. 15 లక్షలు విలువైన స్థలాన్ని ఉచితంగా అందజేశారు.

ఒక్కో కుటుంబానికి రూ. 10 లక్షల విలువైన 2 సెంట్ల స్థలం వంతున 26 కుటుంబాలకు రూ. 2.60 కోట్ల విలువైన ఇళ్ల స్థలాలను తన భూమిలో ఉచితంగా అందజేశారు. తనను నమ్ముకున్నవారు కూడా లక్షాధికారులు కావాలనే సంకల్పాన్ని సాకారం చేశారు.

యాడికి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రతి నెల వైద్య పరీక్షలకు వచ్చే దాదాపు 70 మంది గర్భిణులకు 2017 నుంచి పౌష్టికాహారం అందజేస్తూ అమ్మకడుపులు చల్లగా ఉండేలా చూస్తూ మానవత్వాన్ని చాటుతున్నారు.

యాడికిలో గర్భిణులకు పౌష్టికాహార వసతి

రక్షిత నీరు కరవై తీవ్ర ఇబ్బందులు పడుతున్న ఆదర్శపాఠశాలకు చెందిన 480 మంది విద్యార్థుల ఆరోగ్య పరిరక్షణకు రూ. 1.10 లక్షలు వెచ్చించి నీటిశుద్ధి ప్లాంటును ఏర్పాటు చేశారు. మరో రూ. 1.80 లక్షలు వెచ్చించి యాడికి ఉన్నత పాఠశాలకు చెందిన 800 మంది విద్యార్థులకు 5ఏళ్ల పాటు

రక్షిత నీటిని ట్యాంకుల ద్వారా సరఫరా చేసి విద్యార్థుల ఆరోగ్య పరిరక్షణకు సాయమందించి పలువురి ప్రశంసలు అందుకున్నారు.

యాడికికి చెందిన శిరీష అనే పేద విద్యార్థిని ఎంబీబీఎస్ పూర్తి చేసి ఆర్థోపెడిక్ పీజీలో హౌస్ సర్జన్‌లో ప్రవేశించడంలోనూ రూ. 1.95 లక్షలు సాయమందించి ఈ పేద విద్యార్థిని ప్రతిభను వెలికి తీయడమే గాక ఈ విద్యార్థిని చెల్లెలు శ్రీలక్ష్మి కంప్యూటర్‌లో ప్రత్యేక కోర్సు పూర్తి చేయడానికి మరో రూ.70 వేలు ఇచ్చి ప్రోత్సహించారు. కందిగోపుల భరత్, క్రిష్టిపాడు రేష్మాల సివిల్స్ శిక్షణకు, రాయలచెరువుకు చెందిన శిరీష్, బుగ్గకు చెందిన అఖిలారెడ్డిలు సీఏ చదవడానికి, మనోజ్, సుధీర్ గ్రూప్స్ శిక్షణకు,తెహ్రా సాఫ్టవేర్ కోర్సు శిక్షణకు దాదాపు రూ. 40 లక్షలు వెచ్చించి విద్యాదాతగా అందరి మన్ననలు పొందారు. నరసాపురంలో 3 ఎకరాల స్థలం ఉన్నత పాఠశాల నిర్మాణానికి ఇచ్చి ఉచిత విద్యకు ఊతంగా మారారు.

యాడికి చింతవనం ఆంజనేయస్వామి, రాఘవేంద్రస్వామి ఆలయం, భోగాలకట్ట శివాలయం,నరసాపురం చౌడేశ్వరి దేవాలయం, కొట్టాలపల్లి శ్రీకృష్ణాలయం, వేములపాడులో చర్చి నిర్మాణానికి, యాడికిలో మసీదు నిర్మాణానికి పెద్ద ఎత్తున విరాళాలు అందించి ఆధ్యాత్మిక సేవలో పాలు పంచుకున్నారు.

మాలాంటి పేదలకు పెద్దదిక్కు-లలితమ్మ, యాడికి.

మా కుటుంబానికి పెద్ద దిక్కు లేక, ప్రతిభ ఉన్న ఇద్దరు కూతుళ్లను చదివించలేక ఇబ్బంది పడుతుంటే ఒకరు డాక్టరు, మరొకరు సాఫ్ట్‌వేర్ ఇంజనీరు కావడానికి సీవీ రమణారెడ్డి సాయమందించారు. మాలాంటి పేదలకు ఆయనే పెద్ద దిక్కు.

తన పనివారు కూడా లక్షాధికారులు కావాలనుకునే మంచి మనసు-ఆదెన్నరాయలచెరువు.

తనతో పాటు తన పనివారు కూడా ఎదగాలని కోరుకునే మంచి మనసు రమణారెడ్డిది. తనని నమ్ముకున్నవారు కూడా లక్షాధికారులు కావాలనే ఆలోచనతో మాలాంటి వారికి ఉచితంగా స్థలాలు ఇవ్వడమే గాక నా కూతురుకు రూ. 10 లక్షలు వెచ్చించి సీఏ పూర్తి చేయించి రూ. 9లక్షల ప్యాకేజీతో ఉద్యోగమొచ్చేలా చేశారు.

ఆలయాల అభివృద్ధికి ఆయనే సాయం-రామచంద్రారెడ్డి, భోగాలకట్ట

మండలంలో మా బోగాలకట్టతో పాటు పలు ఆలయాల అభివృద్ధికి ఆయన చేసిన, చేస్తున్న సేవలు అమోఘం. అడిగినవారికి లేదనకుండా సాయం చేస్తూ మా మండలానికి ఆదర్శంగా నిలుస్తున్న ఆయనపై ఇటీవల కొందరు అనవసరంగా నోరు పారేసుకోవడం బాధాకరం.

సేవల్లో ఆదర్శం-కేఎల్ఎన్ గౌడ్, రాయలచెరువు.

ఆసుపత్రికి విలువైన స్థలమివ్వడంలో, ఉపకేంద్రం అభివృద్ధికి ఖర్చు చేయడంలో, విజయ్, దేవేంద్రలాంటి క్రీడాకారులను ప్రోత్సాహించడంలో, అనారోగ్యాలకు గురైన వారిని ఆదరించడంలో ఆయన సేవలు అమూల్యం. ఆయన మా మండలానికి ఓ వరమని చెప్పవచ్చు.

సీవీఆర్ సేవలకు సత్కారం

వక్స్‌బోర్డు ఆస్తుల పరిరక్షణకు ప్రాధాన్యత ఇస్తాం

- జిల్లా వక్స్ బోర్డు చైర్మన్ కాగజ్‌ఘర్ రిజ్వాన్

అనంతపురం సిటీ, జనవరి 12 ప్రభాతవార్త

జిల్లాలో వక్స్‌బోర్డు ఆస్తుల రక్షణకు అత్యధిక ప్రాధాన్యత ఇస్తామని జిల్లా వక్స్‌బోర్డు చైర్మన్ కాగజ్‌ఘర్ రిజ్వాన్ పేర్కొన్నారు. ఇటీవల నూతనంగా నియమితులైన వక్స్‌బోర్డు కమిటీ గురువారం నగరంలోని ఆర్‌అండ్‌బి అతిథి గృహంలో బాధ్యతల స్వీకరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. జిల్లా మైనార్టీ సంక్షేమ శాఖ అధికారి రఫి, వక్స్‌బోర్డు ఇన్స్‌పెక్టర్ గౌస్, మైనార్టీ ఫైనాన్స్ కార్పోరేషన్ ఈడి మస్తాన్‌ల సమక్షంలో కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్మన్‌గా కాగజ్‌ఘర్‌రిజ్వాన్, వైస్ చైర్మన్‌గా అహ్మద్ బాషా, కార్యదర్శిగా నూర్ మహ్మద్, జాయింట్ సెక్రెటరీగా షేక్‌ఖాజా, సభ్యులుగా కమర్తాజ్, షేక్షావలి, మహ్మద్ ఆసిఫ్, మహబూబ్‌పీరా, మీరాంబాషా, మహ్మద్ ఫయాజులు ఈ సందర్భంగా బాధ్యతలు చేపట్టారు. అనంతరం వారు విలేకర్లతో మాట్లాడుతూ.. తమకు అవకాశం కల్పించిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేస్తూ ముస్లిం మైనార్టీలకు వైఎస్ కుటుంబం అండగా నిలుస్తోందన్నారు. దివంగత నేత వైఎస్ఆర్ గతంలో 4 శాతం రిజర్వేషన్లు అందించడం వల్ల నేడు అనేక మంది ముస్లిం మైనార్టీ నేతలు ఉన్నతస్థానంలో ఉన్నారన్నారు. అదే స్ఫూర్తితో నేడు సీఎం జగనన్న పనిచేస్తున్నారన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి కమిటీ చైర్మన్‌తో సభ్యులు కలిసి పుష్పగుచ్చం అందించి సన్మానించారు. కార్యక్రమంలో పలువురు నేతలు పాల్గొన్నారు.

జిల్లా కలెక్టర్‌ను సత్కరిస్తున్న వక్స్ బోర్డు చైర్మన్ కాగజ్‌ఘర్ రిజ్వాన్

టిటిడికి నితిన్ సాయిగ్రూప్ ఆఫ్ కంపెనీస్ ఎండి

గోనుగుంట్ల నితిన్‌సాయి 60 లక్షలు విరాళం

అనంతపురం, జనవరి 12 ప్రభాతవార్త బ్యూరో

తిరుమల తిరుపతి దేవస్థానం ఆధ్వర్యంలో నడుస్తున్న పలు సంస్థలకు నితిన్‌సాయి గ్రూప్ ఆఫ్ కంపెనీస్ అధినేత మాజీ ఎమ్మెల్యే గోనుగుంట్ల సూర్యనారాయణ తనయుడు గోనుగుట్ల నితిన్‌సాయి భారీ విరాళం అందజేశారు. నితిన్‌సాయి ఇవాళ ఉదయం శ్రీవారిని దర్శించుకుని టిటిడి డొనేషన్ సెల్ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ సెల్వాని కలిసి రూ.60 లక్షల డీడీలను అందజేశారు.

ఎస్‌వి అన్నప్రసాదం కొరకు రూ.10లక్షలు, ఎస్‌వి గోసంరక్షణ ట్రస్టు కొరకు రూ.10లక్షలు, అనాథ పిల్లలసంరక్షణకు రూ.10లక్షలు, తిరుమలలో కాటేజీల నిర్మాణానికి రూ.10లక్షలు అందజేశారు. ఇవాళ శ్రీవారిని దర్శించుకున్న గోనుగుంట్ల నితిన్‌సాయి తన దాతృత్వాన్ని చాటుకున్నారు. టీటీడీ ఆధ్వర యలో జరుగుతున్న పలు ధార్మిక సేవా కార్యక్రమాలకు తనవంతు చేయూతను ఇవ్వాలని ముందు నుంచి అనుకున్న నితిన్‌సాయి ఇవాళ టీటీడీ అధికారులను కలిసి తన స్వయం సంపాదనను డిడిల రూపంలో నిధులు అందజేశారు.

విరాళం అందజేస్తున్న నితిన్ సాయిగ్రూప్ ఆఫ్ కంపెనీస్ ఎండి గోనుగుంట్ల నితిన్‌సాయి

302 క్వింటాళ్ల బియ్యం పట్టివేత

ప్రభాకర్ చౌదరి రాజీవ్ కాలనీ దత్తత ఒట్టిమాటలే..

4

02ATP27_02ATP27.qxd 12-01-2023 PM 10:17 Page 1

పదవీ బాధ్యతలు చేపట్టిన నూతన మండల వ్యవసాయాధికారి

మండల వ్యవసాయాధికారికి స్వాగతం పలుకుతున్న దృశ్యం

కుందుర్పి, జనవరి, 12, ప్రభాతవార్తః : మండల వ్యవసాయాధికారిగా మహేష్ పదవీ బాధ్యతలు చేపట్టడం జరిగింది. కర్నూలు జిల్లా పతి ్తకొండలో విధులు నిర్వహిస్తూ ప్రమోషన్‌పై కుందుర్పి మండలానికి వ్యవసాయాధికారిగా రావడం జరిగిందని పేర్కొన్నారు. గతం, మండల ఏఓలుగా రాజీవన, పృథ్వీ, నాయక్, శేఖర్‌రెడ్డి, గౌరీ, ఇలా ఇన్‌చార్జులతో సం, రాలు గడచిపోవడం రైతులలో అసంతృప్తి మిగిలింది. విధులకు హాజరుకావడం తమకు అనకూలమైన మండలాలకు వెళ్ళిపోవడం సర్వసాదారణం అయిపోయింది. రెగ్గులర్ ఏఓ గా మహేష్ హాజరు కావడం హర్షించదగ్గ విషయం. మండల ఫర్టిలైజర్స్ షాప్పు యూనియన్ అధ్యక్షులు శేషశయనం అధ్వర్యంలో ఎరువుల దుకాణాల యజమానులు ఎఓ మహేష్‌ను, పూలమలవేసి దుశ్యాలువతో సత్కరించి విధులకు స్వాగతించడం జరిగింది. సమావేశంలో మండల ఏఓ మహేష్ మాట్లాడతూ రైతులకు ఎళ్ళవేళల అందుబాటులో వుంటూ సలహాలు సూచనలు యివ్వడం జరుతుందిఅన్నారు. రైతు భరోసా కేంద్రాలద్వారా నాణ్యమైన నూతన వంగడాలు పురుగుమందులు ఎరువులు ప్రభుత్వ పరంగా సరపరా చేయిస్తా మన్నారు. రైతుభరోసా కేంద్రాలు పటిష్ఠతకు కృషిచేస్తామని పేర్కొన్నారు. వ్యసాయ క్షేత్రాలలో ప్రయోగాత్మకంగా డెమోప్లాట్సు చేయించి రైతులలో ఉత్పాదకత పెంచుటకు కృషిచేస్తామని తెలుపడం జరిగింది. ఈ కార్యక్రమానికి ఎరువుల దుకాణాల యజమానులు తూముకుంట నాగరాజు, రమేష్, నరసింహారెడ్డి, సోమనాథ్‌ట్రేడర్సు సుబ్రమణ్యం తదితరులు పాల్గొన్నారు.

జగన్ ప్రభుత్వంలో మంత్రి పదవి అంటే దోచుకోవడం.. దాచుకోవడమేనా..

- చింతర్లపల్లిలో ఇదేంఖర్మ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే ఉన్నం హనుమంతరాయ చౌదరి ధ్వజం

ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న దృశ్యం

శెట్టూరు, జనవరి 12 ప్రభాతవార్త : మండలంలోని చింతర్లపల్లి గ్రామంలో సర్పంచు చాపిరి గౌరమ్మ ఆధ్వర్యంలో ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే ఉన్నం హనుమంతరాయ చౌదరి, సీనియర్ నాయకులు చౌళం మల్లికార్జున, రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి కరణం రామ్మోహన్‌చౌదరి, యువ నాయకుడు డాక్టర్ ఉన్నం మారుతి చౌదరి పాల్గొన్నారు. గ్రామంలో ఇంటింటికీ తిరుగుతూ ప్రజల సమస్యలు అడిగి, గత తెలుగు దేశం ప్రభుత్వంలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాల గురించి వివరించారు. ఈ సందర్భంగా టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఉన్నం హనుమంతరాయ చౌదరి మాట్లాడుతూ.. అమ్మా మంత్రిగారూ..ప్రస్తుతం మీ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వంలో మంత్రి పదవులంటే దోచుకోవడం, దోచుకున్న వాటిని దాచుకోవడానికేనా అంటూ దుయ్యబట్టారు. కనీసం ఏమి అభివృద్ధి చేశారో చెప్పడానికి కూడా వెనకడుగు వేస్తున్నారంటే మీ చేతకానిముఖ్యమంత్రి పాలనలో మీరు అభివృద్ధి చేయడం మరచి నియోజకవర్గంలోని వనరులను దోచుకుంటూ సొమ్ము చేసుకుంటున్నారన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ శ్రీశైలం దేవస్థానంట్రస్టు బోర్డు మెంబర్ ఆర్జి శివశంకర్, మాజీ లిడ్ క్యాప్ డైరెక్టర్ ఆవుల తిప్పేస్వామి, మాజీ మార్కెట్ యార్డు చైర్మన్ పాపంపల్లి రామాంజినేయులు, రాష్ట్ర మాజీ కురుబ కార్పోరేషన్ డైరెక్టర్ డీకె రామాంజినేయులు, మాజీ సర్పంచు గాజుల శ్రీరాములు, పార్లమెంట్ ఉపాధ్యక్షులు వైపి రమేష్, కళ్యాణదుర్గం మండల పార్టీ ఉపాధ్యక్షులు గొళ్ల వెంకటేషులు, మాజీ మండల పార్టీ అధ్యక్షులు గురుప్రసాద్, పాలబండ్ల తిప్పారెడ్డి, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ గౌని శ్రీనివాసరెడ్డి, మాజీ మండల పార్టీ ప్రధాన కార్యదర్శి రంగప్ప, మాజీ కొత్తపల్లి గోవిందరెడ్డి, చెన్నకేశవ, ఐదుకల్లు భాస్కర్, ములుకులేడు నరసింహా, లింగారెడ్డి, మునీర్, కొత్తూరు గ్రామ కమిటీ అధ్యక్షులు కర్లకుంట ఆంజినేయులు, కునే సాయినాథ్, ఖాసీం, జంపన్న, నాగరాజు, మాజీ ఎంపిటిసి బొజ్జప్ప, హరిజన గంగన్న, కె.రామచంద్ర, కె.ఈరన్న, ఎస్.తిప్పేస్వామి, బిసి గంగన్న, గ్రామ కమిటీ అధ్యక్షులు జి.రామ్మూర్తి, పాలయ్య, నరసింహమూర్తి, లింగన్న, యల్లప్ప, బొచ్చుపల్లి పాతన్న, సోమశేఖర్, రాధాకృష్ణ, సన్నీరన్న, దుర్గప్ప, జయరాములు, ములకనూరు జయరాములు, తిమ్మరాయుడు, పాలబండ్ల లక్ష్మణమూర్తి, బంజయ్య, రాయపాటి నిలకంటప్ప, చిన్నమళ్లప్ప, రాళ్లపల్లి రామకృష్ణ, గ్రామ మహిళలు, కార్యకర్తలు, పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

స్వామివివేకానందున్ని ప్రతిఒక్కరు ఆదర్శంగా తీసుకోవాలి

2కెరన్ నిర్వహిస్తున్న దృశ్యం

హిందూపురం టౌన్, జనవరి 12 ప్రభాతవార్త

స్వామివివేకానందున్ని ప్రతి ఒక్కరు ఆదర్శంగా తీసుకుని జీవితంలో రాణించాలని బిజెపి, బిజెవైఎం నాయకులు అన్నారు. గురువారం స్వామివివేకానంద జయంతి సందర్భంగా పట్టణంలోని ఎన్‌జిఎం క్రీడామైదానం నుండి అంబేద్కర్ కూడలి వరకు బిజెవైఎం ఆధ్వర్యంలో 2కెరన్ నిర్వహించారు. అనంతరం అంబేద్కర్ కూడలి వద్ద ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం పరుగుపందెం విజేతలకు నాయకులు మెమెంటోలు అందచేశారు. ఈ కార్యక్రమంలో బిజెవైఎం రాష్ట్ర అధ్యక్షులు సాయిదేవానంద్, బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి పిడి పార్థసారధి, బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు మేడం వరప్రసాద్, ఆదర్శ్‌కుమార్, ప్రజాపోరు హిందూపురం అసెంబ్లీ ఇన్‌చార్జ్ చలపతి, రమేష్‌రెడ్డి, ఎక్స్‌ఆర్మీ రాష్ట్ర కన్వీనర్ సుబ్రమణ్యం, తదితరులు పాల్గొన్నారు.

ఆ స్థలం మాదే

హిందూపురం, జనవరి 12 ప్రభాతవార్త

మున్సిపల్ పరిధిలోని బెంగుళూరురోడ్డులో మారుతి లేఅవుట్‌లో మున్సిపల్ అధికారులు తమదని పేరొ ్గంటూ పెన్సింగ్ వేసిన జాగా తమదేనని పట్టణానికి చెందిన డాక్టర్ దేవరాజు సతీమణి అపర్ణ మీడియాకు ఒక ప్రకటనలో గురువారం తెలిపారు. 1982లో రామలింగయ్య అనే వ్యక్తి శంకరయ్యకు కొంత స్థలాన్ని విక్రయించి 1990లో రామలింగయ్య లేఅవుట్ వేశాడని మున్సిపల్ రిజర్వు జాగాగా శంకరయ్యకు విక్రయించిన స్థలాన్ని చూపాడన్నారు. నిబంధనలకు విరుద్ధంగా ఇలా చేసినందున ఆయన కోర్టును ఆశ్రయించగా 2005లో శంకరయ్యకు అనుకూలంగా తీర్పు వచ్చిందని వారు చెప్పారు. ఇది తెలుసుకోకుండా మున్సిపల్ కమీషనర్ వెంకటేశ్వరరావు, ఉద్యోగులు ఆ స్థలాన్ని స్వాధీనం చేసుకునేందుకు దౌర్జన్యం చేశారని ఆరోపించారు. ఈ స్థలానికి తమ పేరు మీదే విఎల్‌టి పన్నులను మున్సిపాలిటీకి చెల్లిస్తున్నామని తాము యజమాని కాకుంటే ఎలా కట్టించుకుంటున్నారని వారు ప్రశ్నించారు.

కబ్జా అయిన రిజర్వు స్థలంపై చర్యలు తీసుకోవాలి

-వైస్‌చైర్మన్, కౌన్సిలర్ల వినతి

వినతిపత్రం అందచేస్తున్న వైస్‌చైర్మన్ కౌన్సిలర్లు

హిందూపురం, జనవరి 12 ప్రభాతవార్త వట్టణంలోని బైపాస్‌రోడ్డులో రాజరాజేశ్వరి కాలనీలో సర్వే నెంబర్ 422/1 లో లేఅవుట్‌లో పబ్లిక్ రిజర్వు స్థలంగా వదిలిన 25 సెంట్ల జాగా కబ్జాకు గురైందని దీనిపై వెంటనే చర్యలు తీసుకోవాలని మున్సిపల్ కమీషనర్ వెంకటేశ్వరరావుకు వైస్‌చైర్మన్ బలరామిరెడ్డి, కౌన్సిలర్లు వినతిపత్రం అందచేశారు. గురువారం స్థానిక కమీషనర్ కార్యాలయంలో వారు మాట్లాడుతూ తమ పార్టీలోనే వున్న మున్సిపల్ ప్రజాప్రతినిధులు అక్రమంగా ఈ మున్సిపల్ రిజర్వు స్థలంలో 9 ప్లాట్లు వేసి అమ్ముకున్నారని ఇది చెల్లదని చెప్పారు. ప్రభుత్వానికి చెడ్డపేరు తెచ్చే విధంగా తమ పార్టీ వారే చేస్తున్నారన్నారు. దీనిపై కమీషనర్ స్పందిస్తూ గతంలో పంచాయతీ పరిధిలో వున్న స్థలం మున్సిపాలిటీలో విలీనం అయినప్పుడు జాగాకు సంబంధించి పత్రాలు ఇవ్వలేదని కావునా దీనికి ఎలాంటి రికార్డులు మున్సిపాలిటీలో లేవన్నారు. అయినప్పటికి రెవెన్యూ, సబ్‌రిజిస్ట్రార్ శాఖాధికారులతో మాట్లాడి తగు చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో వైస్‌చైర్మన్ బలరామిరెడ్డి, కౌన్సిలర్లు ఆసిఫుల్లా, శివకుమార్, ఇర్షాద్, నాయకులు నాగరాజు, బాష, తదితరులు పాల్గొన్నారు.

పూలమార్కెట్‌కు ఏబ్లాక్ ఇవ్వండి

-కమీషనర్‌కు వ్యాపారుల వినతి

కమీషనర్‌కు వినతిపత్రం అందచేస్తున్న దృశ్యం

హిందూపురం, జనవరి 12 ప్రభాతవార్త : 25 ఏళ్లుగా పూల విక్రయాల వ్యాపార రంగంపై ఆధారపడి జీవిస్తున్న తమకు ప్రస్తుతం నూతన మార్కెట్ భవనంలో సెల్లార్‌లో ఏబ్లాక్ స్థలాన్ని కేటాయించాలని హోల్‌సేల్ పూలవ్యాపారుల సంఘం నాయకులు మున్సిపల్ కమీషనర్ వెంకటేశ్వరరావును కోరారు. గురువారం మున్సిపల్ కార్యాలయానికి సంఘం అధ్యక్షులు ఇదయతుల్లా, ఉపాధ్యక్షులు అంజనప్ప, బాబా, ఇబ్రహీం, నారాయణ, తదితరులు వచ్చి వినతిపత్రం అందచేశారు. గతంలో పాత మార్కెట్‌ను కూల్చివేసినప్పుడు కొత్తమార్కెట్‌లో తమకు స్థలాన్ని కేటాయిస్తామని నాటి కమీషనర్ లిఖితపూర్వకంగా ఇచ్చిన హామీని వారు గుర్తు చేశారు. ప్రస్తుతం వున్న మార్కెట్‌లో బిబ్లాక్ స్థలాన్ని ఇచ్చేందుకు కొందరు కుట్ర చేస్తున్నారని ఇది పూర్తి చీకటిగా వున్నందున ఇందులో వ్యాపారాలు జరగవన్నారు. మీరు నిర్ణయించిన బాడుగులు, నిబంధనలు పాటిస్తామని కావునా ఇప్పటికైనా మీరు న్యాయం చేయాలని కమీషనర్‌ను కోరగా తప్పక పరిశీలిస్తామని ఆయన హామి ఇచ్చారు.

గుర్తుతెలియని మహిళ మృతి

హిందూపురం టౌన్, జనవరి 12 ప్రభాతవార్త

హిందూపురం రైల్వేస్టేషన్‌లో గురువారం రైల్వేట్రాక్ దాటుతుండగా గూడ్స్ రైలు ఢీ కొని గుర్తుతెలియని మహిళ మృతి చెందినట్లు రైల్వే ఎస్ఐ బాలాజీనాయక్ పేర్కొన్నారు. మృతురాలి వివరాలు తెలిసిన వారు 9441238182కు సమాచారం అందించాలని ఆయన తెలిపారు.

సంస్కృతి సాంప్రదాయాలు కొనసాగించాలనే సంక్రాంతి ముగ్గుల పోటీలు

విజేతలకు బహుమతులు అందిస్తున్న సామకోటి ఆదినారాయణ

పుట్టపర్తిటౌన్, జనవరి 12, ప్రభాత వార్త : మన సంస్కృతి సాంప్రదాయాలను కొనసాగించడానికి సంక్రాంతి ముగ్గుల పోటీలను నిర్వహించడం జరిగిందని టిడిపి జిల్లా కార్యదర్శి సామకోటి ఆదినారాయణ తెలిపారు. గురువారం మున్సిపాలిటీ పరిధిలోని దుర్గమ్మ గుడి సమీపంలో ఆయన ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు నిర్వహించడం జరిగింది. ఇందులో 55 మంది మహిళలు పాల్గొన్న ప్రథమ బహుమతిగా గ్రైండర్‌ను టి.శోభారాణికి, ద్వితీయ బహుమతిగా మిక్సిని ధరణికి, మూడవ బహుమతిగా గ్యాస్ స్టౌవ్‌ను సాయిలీలకు పంపిణీచేశారు. ఈపోటీలలో పాల్గొన్న మహిళలందరికీ ప్రోత్సహక బహుమతులుగా చీరలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సామకోటి ఆదినారాయణ మాట్లాడుతూ, మన సంస్కృతి, సాంప్రదాయాలు ఎంతో గొప్పవని, మహిళలను ప్రోత్సహించడానికే ఈ కార్యక్రమం చేపడుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో న్యాయ నిర్ణేతలుగా వాణి, మాధవిలు వ్యవహరించగా, టిడిపి నాయకులు రాజగోపాల్, రామ్మోహన్, బేకరీ నాయుడు, సాయి, షామీర్, నజీర్ బాషా తదితరులు పాల్గొన్నారు.

చౌకధాన్యపు డిపోను తనిఖీ చేసిన జిల్లా పౌరసరఫరాలశాఖ అధికారి

లబ్ధిదారుల రంగమ్మతో నాణ్యత వివరాలు తెలుసుకుంటున్న జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి కె.అశ్వర్థనారాయణ నాయక్

కొత్తచెరువు, జనవరి 12, ప్రభాతవార్త : మండల కేంద్రమైన కొత్తచెరువులోని 03వ ప్రభుత్వ చౌకధాన్యపు దుకాణంను గురువారం జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి కె.అశ్వర్థనారాయణ నాయక్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన ప్రభుత్వం ప్రజలకు అందిస్తున్న నిత్యవసర వస్తువులు, బియ్యం సరైన తూకాలలో ఇస్తున్నారా? లేదా? పరిశీలించి అక్కడ ఉన్న లబ్ధిదారులతో ఆరాతీశారు. అనంతరం పలు పత్రికలలో ప్రచురించిన కథనాల మేరకు కందిబేడల నాణ్యతను గురించి పరిశీలించడంతో పాటు సమీపంలో ఉన్న రంగమ్మ అనే లబ్ధిదారు ఇంటి బేడలను ఉడికించి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, నిత్యవసర వస్తువుల నాణ్యతలో ఎలాంటి లోపం లేదని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ డిఎం నవీన్‌నాయక్, స్టాక్‌పాయింట్ ఇన్‌చార్జ్, డిప్యూటీ తహశీల్దార్ సి.భాస్కర్ రెడ్డి పాల్గొన్నారు.

పండుగలు ప్రశాంతంగా జరుపుకోవాలి

– సిఐ బాలసుబ్రమణ్యం

సిఐ బాలసుబ్రమణ్యం రెడ్డి

శ్రీసత్యసాయి జిల్లా (వైద్యం). జనవరి 12, ప్రభాతవార్త

సంక్రాంతి పండుగను ప్రశాంతంగా నిర్వహించుకోవాలని పుట్టపర్తి పట్టణ సిఐ బాలసుబ్రమణ్యం రెడ్డి గురువారం ఒక ప్రకటనలో కోరారు. సంక్రాంతి పండుగ సందర్భాన్ని పురస్కరించుకొని ఎటువంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడరాదని, కోడిపందేలు, జూదంలను నిషేధించడం జరిగిందన్నారు. చట్టవిరుద్ధంగా ప్రవర్తిస్తే ఎంతటివారినైనా సహించేది లేదని, చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు.

మాటతప్పనినేత జగన్

సంక్షేమ ప్రతులను అందిస్తున్న ఎంఎల్‌సి

హిందూపురం టౌన్, జనవరి 12 ప్రభాతవార్త వమాటతప్పని మడమతిప్పని ఏకైక నేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అని ఎంఎల్‌సి షేక్‌మహమ్మద్‌ఇక్బాల్ అన్నారు. గురువారం పట్టణంలోని 25వవార్డు వక్కలబజార్, తదితర ప్రాంతాల్లో నిర్వహించిన గడపగడపకు మన ప్రభుత్వం కార్య క్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతిపక్షనేతగా వున్న సమయంలో జగన్ పాదయాత్రతో ప్రజా సమస్యలు నేరుగా చూసి బడుగు, బలహీనవర్గాలకు అండగా నిలవాలనే ఉద్దేశ్యంతో నాడు ఇచ్చిన మాట ప్రకారం అధికారంలోకి వచ్చాక అభివృద్ధి సంక్షేమ పథకాలతో అందరికి ఆర్థిక భరోసా ఇచ్చారన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే అబ్దుల్‌గని, మున్సిపల్‌చైర్‌పర్సన్ ఇంద్రజ, వైస్‌చైర్మన్, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

ఘనంగా వివేకానంద జయంతి

బుక్కపట్నం రూరల్, జనవరి 12, ప్రభాతవార్త : స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జాతీయ సేవా పథకం అధికారి ఎస్.చంద్రమోహన్ ఆధ్వర్యంలో జాతీయ యువజనోత్సవంను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పలమనేరు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ వెంకటేశులు, పెనుకొండ ఆంగ్ల ఉపన్యాసకులు రంగనాయకులు ముఖ్యఅతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వక్తలు వివేకానందుడి ఔన్నత్యాన్ని, దేశ విదేశాలలో ఆయన ప్రసంగాల ద్వారా భారత దేశఖ్యాతిని చాటిచెప్పిన వైనంను వివరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల పిడి వినయ్‌కుమార్, నాన్ టీచింగ్ సిబ్బంది ఉదయ్‌శంకర్, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

గ్రంథాలయంలో ఘనంగా యువజన దినోత్సవం

గ్రంథాలయంలో యువజనోత్సవం నిర్వహిస్తున్న దృశ్యం

కొత్తచెరువు, జనవరి 12, ప్రభాతవార్త : మండల కేంద్రమైన కొత్తచెరువు శాఖ గ్రంథాలయంలో స్వామి వివేకానందు జయంతిని పురస్కరించుకొని గ్రంథాలయ అధికారి జయరాం ఆధ్వర్యంలో యువజన దినోత్సవం జరిగింది. తొలుత స్వామి వివేకానంద చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం వక్తలు మాట్లాడుతూ, స్వామి వివేకానందుడు నేటి యువతకు ఆదర్శమని, ఆయన చెప్పిన అమృతవాఖ్యాలు యువతను ప్రేరేపిస్తాయని, ఎందరో వివేకానందున మాటలకు ప్రభావితులై అనుభూతి పొందారన్నారు. విద్యపట్ల వివేకానందుని అభిప్రాయాలు అత్యున్నతమైనవన్నారు. ఇలాంటి వారి స్ఫూర్తిని యువత పొందినప్పుడే దేశం బలిష్టంగా తయారౌతుందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ పాఠకులు మహమ్మద్, వెంకటప్ప, శ్రీనివాసులు, రమేష్, రామాచారి, కిష్టప్ప, మునీర్ తదితరులు పాల్గొన్నారు.

నిషేధిత క్రీడల జోలికి వెళ్ళద్దు

- సాంప్రదాయ ఆటలతో సంక్రాంతి సంబరాలు చేసుకోండి- సిఐ జయనాయక్

గతంలో కేసులు నమోదైన నిందుతులను బైండోవర్ చేస్తున్న దృశ్యం

కొత్తచెరువు, జనవరి 12, ప్రభాత వార్త : శ్రీసత్యసాయి జిల్లా పుట్టపర్తి రూరల్, కొత్తచెరువు, బుక్కపట్నం మండలాల పరిధిలో గతంలో కోళ్ళపందేలు, జూదం ఆడిన వారిని గురువారం స్థానిక తహశీల్దార్ కార్యాలయం నందు బైండోవర్ చేయడం జరిగిందని సిఐ జయనాయక్ తెలిపారు. సాంప్రదాయ క్రీడల్లో బోగి, సంక్రాంతి, కనుమ పండుగలను కుటుంబ సమేతంగా సంతోషంగా పండుగను జరుపుకోవాలని, ప్రజలందరికీ సంక్రాంతి శుభాకాంక్షలను ఆయన తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పుట్టపర్తి సబ్ డివిజన్ పరిధిలో 30 పోలీస్ యాక్ట్ అమలులో ఉన్నందున నిషేధిత క్రీడలైన జూదనం, కోళ్ళపందెం క్రీడల జోలికి వెళ్ళరాదన్నారు. అలాంటి క్రీడల్లో పాల్గొన్న, ప్రోత్సహించిన వారిపై చట్టపరమైన చర్యలు తప్పవన్నారు. గ్రామాల్లో నిషేధిత క్రీడలు, జూదం, కోళ్ళపందేలా నిర్వాహణపై మీ పరిధిలో ఉన్న మహిళా పోలీసులకు తెలియపరచాలని, లేదా డయల్ 100కు సమాచారం అందించాలని విజ్ఞప్తి చేశారు. సమాచారం అందించిన వారి వివరాలను గోప్యంగా ఉంచనున్నట్లు తెలియజేశారు.

14వ తేదీలోగా ఈకేవైసీ పూర్తి చేయించుకోవాలి

-రైతు భరోసా కేంద్రాల సందర్శనలో ఏఓ శశికళ

రైతు భరోసా కేంద్రంలో సిబ్బంది మాట్లాడుతున్న ఏఓ శశికళ

ఉరవకొండ, జనవరి 12 ప్రభాత వార్త : ఈనెల 14వ తేదీలోగా రైతులు పీఎం కిసాన్ ఈకేవైసీను పూర్తి చేయించుకోవాలని మండల వ్యవసాయాధికారి శశికళ సూచించారు. గురువారం ఏఓ మండల పరిధిలోని మోపిడి, ఆమిద్యాల, రాకెట్ల పెద్దకొకుంట్ల రైతు భరోసా కేంద్రాలను సందర్శించి సిబ్బందితో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఓ శశికళ మాట్లాడుతూ ఈ-పంట నమోదు ప్రక్రియ వేగంతంగా పూర్తి చేయాలని సిబ్బందికి సూచించారు. జాయింట్ కలెక్టర్ ఆదేశాల మేరకు ఈ-పంట నమోదు, పీఎం కిసాన్ ఈకేవైసీను నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ భరత్, రైతు భరోసా కేంద్రం సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు.

బూదగవిలో మిరప పంటను పరిశీలించిన డీఆర్‌సీ బృందం:

మండల పరిధిలోని బూదగవి గ్రామంలో మిరప, పప్పుశెనగ పంటలను గురువారం డీఆర్‌సీ బృందం అధికారులు ఏడీఏ శైలజాకుమారి, ఏఓ రుమనబేగం, ప్రవీణ్‌కుమార్‌రెడ్డి పరిశీలించారు. రైతులతో మాట్లాడి వారికి పలు సూచనలు చేశారు.

సంక్రాంతి పండుగను ప్రశాంతంగా జరుపుకోండి

గ్రామస్తులతో మాట్లాడుతున్న ఎస్సై హనుమంతరెడ్డి

కనగానపల్లి, జనవరి 12 ప్రభాతవార్త : సంక్రాంతి పండుగను ప్రజలు ప్రశాంతంగా జరుపుకోవాలని ఎస్సై వానుమంతరెడ్డి అన్నారు. మండల పరిధిలోని తగరకుంట, వేపకుంట, మద్దెల చెరువు, శివపురం గ్రామంలో పర్యటించి గ్రామస్తులతో మాట్లాడుతూ.. సంక్రాంతి పండుగను ప్రశాంతంగా జరుపుకోవాలని కోడిపందాలు, పేకాట, జూదం అసాంఘీక కార్యక్రమాలు పాల్పడితే క్రమశిక్షణ చర్యలు తప్పవని గ్రామస్తులకు తెలిజయేశారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

శిథిలమౌతున్న టిట్కో గృహాలు

-పట్టించుకోని ప్రభుత్వం

-మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి

టిట్కో గృహానలు పరిశీలిస్తున్న మాజీ మంత్రి పల్లె, తెదేపా నాయకులు

పుట్టపర్తిటౌన్, జనవరి 12, ప్రభాతవార్త : శ్రీసత్యసాయి జిల్లా వ్యాప్తంగా టిట్కో గృహాలు శిథిలమవుతున్నాయని, కానీ ప్రస్తుత ప్రభుత్వం వాటిని పట్టించుకున్న పాపాన పోలేదని ముఖ్యమంత్రి జగన్ టిడిపి ప్రవేశపెట్టిన పథకాలపై కూడా వివక్ష చూపుతున్నారని మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి విమర్శించారు. గురువారం పల్లెతో పాటు ఆ పార్టీ నాయకులు పట్టణ సమీపంలో కర్ణాటక నాగేపల్లివద్ద నిర్మించిన టిట్కో గృహాలను పరిశీలించారు. ఈ సందర్భంగా పల్లె మాట్లాడుతూ, టిడిపి హయాంలో పుట్టపర్తి పట్టణంలో 1200 గృహాలు మంజూరు చేశామన్నారు. అందులో కొందరికి టిట్కో మంజూరు చేసి 90 శాంతం పనులు పూర్తి చేశామన్నారు. అధికారంలోకి వచ్చిన జగన్ వాటిని పూర్తి చేయలేదని, దీంతో అప్పటి ప్రభుత్వం కోట్లాది రూపాయలతో నిర్మించిన గృహాలు వృద్ధాగా దర్శనమిస్తున్నాయన్నారు. మూడున్నర యేళ్ళు దాటిన జగనన్న కాలనీలు పూర్తి కాలేదని మండిపడ్డారు. ఏ ప్రభుత్వమైన అధికారంలోకి వచ్చిన తర్వాత పథకాలను పూర్తి చేయాలే తప్ప వివక్ష చూపరాదన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ప్రజాధనం వృద్ధాచేయడం ఎంతవరకు సమంజసమని, ఇప్పటికైనా టిట్కో గృహాలను పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ ఛైర్మన్ బెస్తచలపతి, నాయకులు మహమ్మద్ రఫి, రాజప్ప, ప్రభాకర్, జయప్రకాష్, అమ్మినేని కేశవ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

నూతన ఎంపీడీఓ కార్యాలయం నిర్మాణానికి రూ.60 లక్షలతో ప్రతిపాదనలు

-కార్యాలయ సందర్శనలో జెడ్పీ ఛైర్‌పర్సన్ బోయ గిరిజమ్మ

మండల పరిషత్ కార్యాలయంలో పెచ్చులూడుతున్న సమావేశ గదిని పరిశీలిస్తున్న జెడ్పీ ఛైర్‌పర్సన్ బోయ గిరిజమ్మ

ఉరవకొండ, జనవరి 12 ప్రభాతవార్త : మండల పరిషత్ నూతన కార్యాలయం నిర్మాణానికి 60 లక్షల రూపాయలతో జెడ్పీ ద్వారా ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపడం జరిగిందని జెడ్పీ ఛైర్‌పర్సన్ బోయ గిరిజమ్మ తెలిపారు. జెడ్పీ ఛైర్‌పర్సన్ బోయ గిరిజమ్మ గురువారం మధ్యాన్నం మండల పరిషత్ కార్యాలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఎంపీపీ చందా చంద్రమ్మ, ఎంపీడీఓ యం.డి.అమృత్‌రాజ్, జెడ్పీటీసీ ఏ.సి.పార్వతమ్మ, వైస్ ఎంపీపీ యం.నరసింహులుతో కొద్దిసేపు సమావేశం అయ్యారు. అనంతరం వారితో కలిసి పెచ్చులూడుతున్న మండల పరిషత్ భవనాలను ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా తనను కలిసి విలేఖరులతో జెడ్పీ ఛైర్‌పర్సన్ బోయ గిరిజమ్మ మాట్లాడుతూ నిధులు మంజూరు కాగానే నిర్మాణ పనులు చేపడుతామన్నారు.

జెడ్పీ ఛైర్‌పర్సన్‌ను సన్మానించిన జెడ్పీటీసీ : మండల పరిషత్ కార్యాలయాన్ని సందర్శించిన జెడ్పీ ఛైర్‌పర్సన్ బోయ గిరిజమ్మను స్థానిక జెడ్పీటీసీ ఏ.సి.పార్వతమ్మ, మాజీ ఎంపీపీ ఏ.సి.ఎర్రిస్వామి దంపతులు షాలువాకప్పి పూలమాలతో సన్మానించారు. ఉరవకొండ మండలం అభివృద్ధికి జెడ్పీ నిధులు కేటాయించి సహకరిస్తున్నందుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ చందా చంద్రమ్మ, వైస్ ఎంపీపీ యం.నరసింహులు, ఎంపీడీఓ యం.డి.అమృత్‌రాజ్ తదితరులు పాల్గొన్నారు.

చంద్రబాబును ముఖ్యమంత్రిగా ఎన్నుకుందాం... జగన్‌రెడ్డిను రాష్ట్రం నుండి తరిమికొడదాం....

- టిడిపి మాజీ ఎమ్మెల్యే ఆర్.జితేంద్రగౌడ్

03ATP12 FFF_03ATP12 FFF.qxd 12-01-2023 PM 11:17 Page 1

రోడ్డు యాక్సిడెంట్ చేసి తప్పించుకెళ్తున్న కంటైనర్‌ను పట్టుకున్న పోలీసులు

అనంతపురం క్రైం, జనవరి 12 ప్రభాతవార్త

.డయల్-100, హై అలర్ట్ యాప్‌ల ద్వారా జిల్లా పోలీసులు ఒకరి ప్రాణం కాపాడారు. రోడ్డు యాక్సిడెంట్ చేసి ప్పించుకెళ్తున్న కంటైనర్‌ను (హిట్ అండ్ రన్ వెహికల్‌ను) పట్టుకున్నారు. గుత్తి మండలం బాట్‌లో సుంకులమ్మ దేవాలయం సమీపంలోని జాతీయ రహదారిపై హైదరాబాద్ నుంచి బెంగుళూరు వైపు వెళ్తున్న కంటైనర్ (హెచ్‌ఆర్ 45 డి 8988) గురువారం ఉదయం ఓ ద్విచక్ర వాహనాన్ని ఢీ కొట్టింది.

ఆ ద్విచక్ర వాహన దారుడు తీవ్రంగా గాయ పడ్డారు. ఈ సమాచారాన్ని డయల్-100కు ఓ వ్యక్తి సమాచారం పం పాడు. డయల్-100 సిబ్బంది తక్షణమే స్పందించి క్షతగాత్రుడిని 108 వాహ నంలో చికిత్స నిమిత్తం గుత్తి ఆసుపత్రికి తరలించేలా చర్యలు తీసుకున్నారు. ప్రాణా లు సేవ్ చేశారు. ఇదే సమయంలో రోడ్డు యాక్సిడెంట్ చేసి కంటైనర్ ఆపకు ండా అనంతపురం వైపు వచ్చింది. జిల్లా ఎస్పీ డాక్టర్ పక్కీరప్ప కాగినెల్లి దృష్టికి రావడంతో హిట్ అండ్ రన్ వెహికల్‌ను పట్టుకునేలా హై అలర్ట్ ద్వారా జిల్లాలోని పోలీసులను అప్రమత్తం చేశారు. జాతీయ రహదారి పరిధిల్లో ఉన్న అన్ని పోలీస్‌స్టేషన్ల అధికారులు, సిబ్బంది వెంటనే ఎన్‌హెచ్‌పైకి వచ్చారు. అంతేకా కుండా రోడ్డు సేఫ్టీ బృందాలు, రక్షక్, తదితర టీంల స్నీ రోడ్డుపైకి వచ్చాయి. జాతీయ రహదారి మీ దుగానే కాకుం డా పక్కకు వెళ్లే మార్గాలను కూడా పో లీసు బృందాలు చుట్టుముట్టాయి. కడకు.. రాప్తాడు ఎస్సై ఆంజినేయుల ఆధ్వర్యంలో పోలీసు సిబ్బంది మరూరు టోల్ గేట్ వద్ద హిట్ అండ్ రన్‌కు పాల్ప డిన కంటైనర్‌ను పట్టుకుని అందులోని డ్రైవర్‌ను అదుపులోకి తీసుకున్నారు. కంటైనర్ పట్టు కున్న రాప్తాడు ఎస్సై బృందాన్ని డయల్-100 బృందాన్ని తక్షణమే రోడ్డుపైకి వచ్చిన అన్ని పోలీసు బృందాలను, డయల్ 100కు సమాచారం చేరవేసిన వ్యక్తిని జిల్లా ఎస్పీ అభినందించారు.

పోలీసులు పట్టుకున్న కంటైనర్

ఘనంగా స్వామి వివేకానంద జయంతి వేడుకలు

అనంతపురం, జనవరి 12 ప్రభాతవార్త బ్యూరో

స్వామి వివేకానంద పుట్టిన రోజు సందర్భంగా జిల్లా యువజన సంక్షేవ శాఖ/ఆన్‌సెట్ వారి ఆధ్వర్యంలో గురువారం జాతీయ యు వజన దినోత్సవ వేడుకలను స్థానిక ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాలలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎంసిఆర్ దివాక ర్‌రెడ్డి, ఆన్‌సెట్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ జి.కేశవనాయుడు, కళ్యాణ దుర్గం ప్రభుత్వ కళాశాల జువాలజీ లెక్చరర్ జి ఎల్ ఎస్ ప్రసాద్, లక్ష్మినారాయణ, నరసింహులు, సుధామ వంశీ, సుగప్ప, శ్రీరా ములు నాయక్, శాస్త్రీయ నృత్య గురువు బాబు బాలాజీ పాల్గొన్నారు. ఈ కార్యక్ర మంలో భాగంగా వక్తలు స్వామి వివేకానందుని గొప్పతనాన్ని విద్యా ర్థులకు వివరిస్తూ ప్రపంచానికి భారతదేశం ఆధ్యాత్మిక విలువలను చాటి చెప్పిన మహానీయుడు స్వామి వివేకానంద అని అన్నారు. కార్యక్ర మంలో భాగంగా సంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించడం జరిగింది. ఐదు జాతీయ భాషల లో నిర్వహించిన వక్తృత్వ, సంస్కృతిక పోటీలలో విజయం సాధించిన విద్యార్థులకి ప్రశంసా పత్రం, జ్ఞాపికలను బహుకరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆన్‌సెట్, జిల్లా ప్రాధికార సంస్థ, ఆర్ట్స్ కళాశాల సిబ్బంది, దాదాపు 250 కళాశాల మంది విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్

బహుమతులను ప్రధానం చేస్తున్న దృశ్యం

ఉపాధ్యాయుల డిప్యూటేషన్ల పట్ల ఏపిటిఎఫ్ తీవ్ర వ్యతిరేకత

అనంతపురం న్యూటౌన్, జనవరి 12 ప్రభాతవార్త

సర్దుబాటు పదోన్నతుల పేరుతో ఉపాధ్యాయులను సర్దుబాటు చేయడాన్ని అనంతపురం ఏపిటిఎఫ్ జిల్లా శాఖ తీవ్రంగా వ్యతిరేకిస్తోంది. పేపర్ ప్రమోషన్ ఇచ్చి వాళ్లను నియమించకుండా సబ్జెక్టు కన్వర్షన్ ఆప్షన్ తీసుకుని వాళ్లను కూడా నియమించకుండా ఎస్‌జిటి ఉపాధ్యాయులను వర్ క్ అడ్జస్ట్‌మెంట్ పేరుతో 2500 రూపాయలు అలవెన్స్ ఇస్తూ ఉన్నత పాఠశాలలకు పంపిం చడం అశాస్త్రీయం, అసంబద్ధం అని ఎపిటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి బి.నరసింహులు, అనంతపురం జిల్లా అధ్యక్షులు రాయల వెంకటేష్, జిల్లా ప్రధాన కార్యదర్శి సిరాజుద్దీన్ సబ్ కమిటీ మెంబర్లు ఉపాధ్యాయ భవన్‌లో జరిగిన సమావేశంలో ప్రభుత్వం నిర్ణయాన్ని తీవ్రంగా తప్పు బట్టారు.

జీవో నెంబర్ 117కు సంబంధంచి పాఠశాల విలీనం ప్రక్రియ కోర్టులో ఉంటూ ఇలాంటి ముందస్తు చర్యలు చేపట్టకూడదని తెలిపినప్పటికీ ఇలా ఉపాధ్యాయులను డిప్యూటేషన్లు వేసి ఇబ్బంది పెట్ట డం తగదని దీనివల్ల మహిళా ఉపాధ్యా యులు, సీనియర్ ఉపాధ్యా యు లు ఎన్నో ఇబ్బందులకు గురి కావాల్సి వస్తుందని వెంటనే ప్రభు త్వ ఈ నిర్ణయాన్ని ఉపసంహరించుకుని తక్షణమే అర్హత కలిగిన సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయులకు, త్సమాన ఉపాధ్యాయులకు ప్రమోషన్లు, బదిలీలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిలర్ సర్దార్‌వలి, నాయకులు శ్రీనివాసులు, రంగనాయకులు, వన్నప్ప, లక్ష్మి నా రాయణ, నరసింహులు, ఆంజి నేయులు తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఏపిటిఎఫ్ నాయకులు

రాష్ట్ర ప్రభుత్వం అవలంభిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై దశల వారి పోరాటాలు

- సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి నారాయణస్వామి

శింగనమల, జనవరి 12 ప్రభాతవార్త

రాష్ట్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై దశల వారి పోరా టాలు కొనసాగిస్తామని సిపిఐ జిల్లా ప్రధాన కార్యదర్శి నారాయ ణస్వామి పేర్కొన్నారు. గురువారం మండల కేంద్రంలోని సిపిఐ పార్టీ కార్యాలయం లోనియోజ కవర్గ కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సిపిఐ మండల కార్యదర్శి తరిమెల రామాంజినేయులు అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథులుగా సిపి ఐ జిల్లా సహాయ కార్యదర్శి పాళ్యం పి.నారాయణస్వామి, కార్డయర్శి టి.నారాయణస్వామిలు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ పెద్దయ్య, చెన్నప్ప యాదవ్, హరికృష్ణ, రాజశేఖర్‌శెట్టి, నాగమునెమ్మ, సూరి, బండి రామకృష్ణ, మధుయాదవ్, ఓబులపతి, నేసే మధు, రమేష్, రాజు, వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న నారాయణస్వామి

జిల్లా ప్రజలకు సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు

- ఇంటిల్లిపాది సంతోషంగా పండుగ జరుపుకోవాలని ఆకాంక్ష

- జిల్లాఎస్పీ పక్కీరప్ప కాగినెల్లి

అనంతపురం క్రైం, జనవరి 12 ప్రభాతవార్త

సంక్రాంతి పండుగ పురస్కరించుకుని జిల్లా ప్రజలకు జిల్లా ఎస్పీ డాక్టర్ పక్కీరప్ప కాగినెల్లి శుభాకాంక్షలు తెలియజేశారు. ఇంటిల్లిపాది సంతోషంగా సంక్రాంతి పండుగను నిర్వహించుకోవాలని ఆకాంక్షిం చారు. చట్ట వ్యతిరేక కార్యకలాపాల జోలికెళ్లకుండా బోగి, మకర సంక్రాంతి, కనుమలను ఆనందంగా జరుపుకోవాలని కోరారు.

జిల్లాఎస్పీ పక్కీరప్ప కాగినెల్లి

పత్తిలో పంట కోత ప్రయోగాలు - ఏఓ చిన్నమ్మ

.శింగనమల, జనవరి 12 ప్రభాతవార్త

మండల పరిధజలోని చక్రాయుపేట గ్రామంలో గురువారం పత్తిపంటలో పంట కోత ప్రయోగాలు నిర్వహించినట్లు మండల వ్యవసాయ అధికారి చిన్నమ్మ పేర్కొన్నారు. 3వ కోతకి 10 మీటర్ల వ్యత్యాసంలో 300 గ్రాముల దగు బడి, 4వ ప్రయోగంలో 250 గ్రాముల దిగుబడి విచ్చనట్లు ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ సిబ్బంది అమరేష్ రైతులు పాల్గొన్నారు.

పంట కోత ప్రయోగం చేస్తున్న వ్యవసాయ సిబ్బంది

ఎస్సీ, ఎస్టీ ఉద్యోగులకు పదోన్నతి కల్పించండి

- మున్సిపల్ కమిషనర్‌ని కోరిన సాకే హరి

అనంతపురం న్యూటౌన్, జనవరి 12 ప్రభాతవార్త

అనేక ఏళ్లుగా విధులు నిర్వర్తిస్తున్న ఎస్సీ, ఎస్టీ ఉద్యోగులకు పదోన్నతులు కల్పించాలని ఎస్సీ, ఎస్టీ సంఘాల జేఏసి రాష్ట్ర అధ్యక్షులు సాకే హరి పేర్కొన్నారు. గురువారం నగరంలోనిమున్సిపల్‌కార్యాలయంలో కమిషనర్ భాగ్యలక్ష్మిని మున్సిపల్ ఉద్యోగులు జెఏసి ఆధ్వర్యంలో ఎస్సీ, ఎస్టీలకు ప్రమోషన్లలో జరుగుతున్న అన్యాయంపై వినతిపత్రం అందజేశారు. అనంతరం కార్యాలయ ఆవరణంలో వలేకర్లతో సాకే హరి మాట్లాడుతూ.. పదుల సంవ త్సరాలుగా మున్సిపల్ వర్కర్స్ విధులు నిర్వర్తిస్తున్నారని ఎక్కడ చేశారో.. అక్కడే అన్నట్లు ఎంత కాలం పనిచే యాలని ఆవేదన చెందారు. పిహెచ్ వర్కర్స్, పిహెచ్ మేస్త్రీలు, హెల్త్ అసిస్టెంట్, శానిటేషన్ ఇన్స్పెక్టర్ క్యాడర్‌లో ఇంత వరకు ప్రమోషన్ల కల్పించలేదని వాపోయారు. ఎస్సీ, ఎస్టీ ఉద్యోగుల్లో విద్య, అనుభవం, అర్హత కలిగిన ఎందుకు పదో న్నతులు కల్పించలేదని ప్రశ్నించారు. ఇప్ప టికైనా కమిషనర్, అడిషనల్ కమిషనర్ అర్హులైన ఎస్సీ, ఎస్టీ ఉద్యోగుల జాబితాను పరిశీలించి పదోన్న తులు కల్పించాలని కో రారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఉద్యో గులు శంకరయ్య, చిరంజీవి, కార్మిక నాయకుడు అజయ్‌బాబు, జేఏసి నాయకు లు రేఖల కుంట రామాంజి నే యులు, రామకృష్ణ, చెన్నకేశ వ, శాంతమ్మ, ప్రతాప్ కుమార్, హరికృ ష్ణనాయక్ పాల్గొన్నారు.

మున్సిపల్ కమిషనర్‌కు వినతిపత్రం అందజేస్తున్న దృశ్యం

ఎస్ఎస్‌బిఎన్‌లో ఘనంగా నేషనల్ యూత్‌డే

అనంతపురం న్యూటౌన్, జనవరి 12 ప్రభాతవార్త

స్థానిక అనంతపురంలోని శ్రీసాయిబాబా నేషనల్ డిగ్రీ కళాశా లలో స్వామి వివేకానంద జయంతిని పురస్కరించుకుని 12 జనవరి 2023 గురువారం రోజున ఎస్ఎన్‌బిఎన్ కళాశాల ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో నేషన్ యూత్‌డేని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి.ప్రభాకర్‌రాజు అధ్యక్షత వహించగా, ప్రముఖ వక్త, ఆధ్యాత్మికవేత్త అయినా జిఎల్ఎన్.ప్రసాద్ మాట్లాడుతూ.. స్వామి వివేకానంద మీకు నేను ఇన్పరే న్షన్ ఇవ్వలేదు. ట్రాన్స్ ఫర్మేషన్ చేస్తున్నాను అన్నారు. 35 సంవత్స రాల జీవితంలో 35 వేల సంవత్సరాల జీవిత కాలాన్ని భావితరాలకు అందిం చారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రెసిడెంట్ పివి రమణారెడ్డి, కళాశాల ఫార్మర్ ప్రిన్సిపాల్ ప్రస్తుత మెంబర్ ఎం.రవీంద్ర, కళాశాల సభ్యులు ఎ.ఎర్రిస్వామి, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్స్ డాక్టర్ నగరూరు రసూల్, వి.రమాదేవి, కళాశాల అధ్యాపకులు హరినాథ్‌రెడ్డి, పుష్పలత, సరిత, సుకన్య, మాధవి, విజయలక్ష్మి, జయరాం, విద్యార్థినీ విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

స్వామి వివేకానంద జయంతిని నిర్వహిస్తున్న దృశ్యం

ఘనంగా ఈ వా ఆధ్వర్యంలో జాతీయ యువజన దినోత్సవం

అనంతపురం న్యూటౌన్, జనవరి 12 ప్రభాతవార్త

యూత్ఎడ్యుకేషన్ ఎంప్లాయిమెంట్ అండ్ వెల్ఫేర్ అసోషియేషన్, హిందీ సేవా సదన్ సంయుక్త ఆధ్వర్యంలో ఘనంగా జాతీయ యువజన దినోత్సవంను హిందీ ప్రముఖులు పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి షేక్ గైబువల్లి నిర్వహించారు. ఈ సందర్భంగా గురువారం హిందీ సేవాసదన్ సభాగృహంలో యూత్ ఎడ్యుకేషన్ఎంప్లాయిమెంట్ అండ్ వెల్ఫేర్ అసోషియేషన్, హిందీ సేవా సదన్ మహా విద్యాలయం సంయుక్తం ఆధ్వర్యంలో నిర్వహజంచారు. ఈ కార్యక్రమునకు అధ్యక్షులుగా ప్రధానోపాధ్యాయులు ఎంఎండి.అజ్మతుల్లా ముఖ్య అతిథులుగా అఖిల భారతీయ హిందీ సంస్థ సంఘ్‌న్యూ ఢిల్లీ ఉపాధ్యక్షులు, హిందీ ప్రచారసభ హైదరాబాద్ అధ్యక్షులు ప్రొ.చంద్రదేవ్ కవ్‌డే, జనరల్ సెక్రెటరీ జె.ప్రేమ్‌కుమార్, పరీక్ష సంచాలకులు ప్రొ.సురేష్‌పురీ, సంయుక్త కార్డయర్శి పి.ఫయాజుద్దీన్, ప్రముఖ సాహిత్యకారుడు రమేష్‌నారాయణ, విశిష్ట అతిథులు, ప్రత్యేక ఆహ్వానితుడిగా పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి షేక్ గైబువల్లి హాజరయ్యారు.

రామాలయం పనులు తిరిగి ప్రారంభం

శింగనమల, జనవరి 12 ప్రభాతవార్త

మండల పరిధిలోని రఘునాథపురం గ్రామంలో గత 12 సంవత్సరాలుగా నిలిచిపోయిన రామాలయం నిర్మాణం పనులను తిరిగి ప్రారంభిస్తున్నట్లు గ్రామస్తులు పేర్కొన్నారు. గురువారం సింగిల్ విండో అధ్యక్షులు బొమ్మన శ్రీరామిరెడ్డి, సిఐ అస్సార్‌బాషా దృష్టికి గ్రామస్తులు సమస్యను తీసుకెళ్లారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఇటీవల ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా రఘునాతపురం వచ్చినప్పుడు కొందరు గ్రామస్తులు దేవాలయం సమస్యను ఆమె దృష్టికి తీసుకెళ్లడం జరిగిందన్నారు. వెంటనే ఎమ్మెల్యే స్పందించి కచ్చితంగా సమస్య నుపరిష్కరిస్తామని చెప్పి తెలిపారు. ఎమ్మెల్యే ఆదేశాల మేరకు సింగిల్ విండో అధ్యక్షులు బొమ్మనశ్రీరామిరెడ్డి, సిఐ అస్సార్‌బాషా, వైసీపీమండల కన్వీనర్ నగేష్, గ్రామ ప్రజలు ఇరు వర్గాలను కూర్చోబెట్ట వారి సమస్యలను అడిగి తెలుసుకుని ఇక నుంచి ఎటు వంటి సమస్యలు లేకుండా గ్రామంలో కలిసి దేవాలయ నిర్మాణం చేపడు దా మని పేర్కొన్నారు. అంతేకా కుండా ని ర్మాణ పనుల్లో భాగంగా దేవాలయా నికి ఐదు మందిని కమిటీగా ఏర్పాటు చేయ డం జరిగింది. కమిటీ పెద్దల ఆధ్వ ర్య ంలోయదావిధిగా నిర్మాణపు పనుల ను వేగవంతంగా పూర్తి చేస్తామన్నారు.

మాట్లాడుతున్న బొమ్మన శ్రీరామిరెడ్డి, సిఐ అస్సర్‌బాషా

ఆపన్న హస్తం కోసం ఎదురు చూస్తున్న ఓ అభాగ్యుడు

- రెండు కిడ్నీలు పాడవడంతో మంచానికే పరిమితం

శింగనమల, జనవరి 12 ప్రభాతవార్త

మండల పరిధిలోని పెద్ద మట్ల గొంది గ్రామానికి చెందిన లింగమయ్య, సరస్వతిల రెండవ కుమారుడు కార్తిక్ రెండు కిడ్నీలు ఫెయిల్ కావడంతో ఆపన్న హస్తం కోసం ఎదురు చూస్తున్నాడు. కుటుంబ సభ్యుల వివరాల మేరకు ఒకటిన్నర సంవత్సరం క్రితం కార్తిక్‌కు హేమలతతో వివాహం జరిగిందని, ప్రస్తుతం హేమలత ఏడు నెలల గర్భవతి, కార్తిక్‌రెండు కిడ్నీలు పాడవడంతో కుటుంబ సభ్యులు కూలీనాలీ వెళ్లి సంపాదించిందంతా ఆసుపత్రికే సరిపోతోందని, ఇక చేసేది లేక మంచాన పడుకోబెట్టామని, ఆపన్న హస్తంఎదురు చూస్తూ తమ కుమారుడు కార్తిక్‌ను ఆదుకునేందుకు ఎవరైనా ముందుకు వచ్చి దాతలు మెరుగైన వైద్యం అందించి ఆర్థికంగా ఆదుకోవాలని, తమ కుమారున్ని బతికించేందుకు సహాయమందించాలని కోరారు.

రెండు కిడ్నీలు ఫెయిల్ అయిన కార్తిక్

స్వామి వివేకానంద 161వ జయంతి వేడుకలు

అనంతపురం, జనవరి 12 ప్రభాతవార్త బ్యూరో

స్వామి వివేకానంద 161వ జయంతి వేడుకలు వైభవోపేతంగా శ్రీరామ కృష్ణ సేవా సమితిస్వార్తి సేవ సంస్థ ఆధ్వర్యంలో నిర్వహిం చడం జరిగింది. ఈ కార్యక్రమంలో స్వామి వివేకానంద చిత్రపటాల ఊరేగింపు, వివేకానంద సూక్తులను పటిస్తూ టవర్‌క్లాక్ నుంచి రఘువీరా కాంప్లెక్స్ వరకు విద్యార్థి, విద్యార్థులతో ర్యాలీ నిర్వహించారు. విద్యార్థిని విద్యార్థులకు వివేకా నంద బోధనలు, వారి జీవిత సందేశం గురించి విద్యుత్ నగర్‌లో శ్రీరామ కృష్ణ ధ్యాన మందిరంలో నిర్వహించారు. వక్తృత్వపోటీల్లో గెలుపొందిన వారికి సర్టి ఫికెట్లు బహుమతి ప్రధానం జరిగినది. వక్తలు మాట్లాడుతూ.. స్వామి వివేకానంద వేద పురుషుల హృదయాన్ని, మహర్షుల నైతికతను వాస్తవిక దృక్పథంతో అర్థం చేసుకుని ఆచారనాత్మక విధానాలు రూపొందించారు. భారత దేశ సంస్కృతి, సంప్రదాయాలను ఔనత్యాని న్ని, ఆధ్యాత్మి కతను ఖండాంతరాలు దాటించిన మహో న్నత వ్యక్తి, భారతీయ స్త్రీల విశిష్టత చాటి చెప్పిన వాడు, విశ్వ మానవాళి నవశకం వైపు పరుగులు తీయాలని కోరుకున్న వారు స్వామి వివేకానంద అని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్పూ ర్తి సేవా సంస్థ సభ్యులు రిటైర్డ్ తహశీల్దారు, జిల్లా పెన్షనర్స్ ప్రధాన కార్య దర్శి శీలా జయరామప , భాస్కర్, చలపతి, యశ్వంత్, పోలీస్‌శాఖ, ఉపాధ్యాయులు జయపాల్‌రెడ్డి, రామకృష్ణ, అడ్వకేట్ శివారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

మా ధోబి ఘాట్ భూమిని అక్రమించిన వారిపై చర్యలు తీసుకోవాలి

భూ అక్రమదారుల నుంచి మాకు రక్షణ కల్పించండి - ఆకుతోటపల్లి గ్రామానికి చెందిన రజకులు

అనంతపురం రూరల్,జనవరి12ప్రభాతవార్త:

మా ధోబి ఘాట్ భూమిని అక్రమించి మాపైన దాడులు చేసిన వారిపై చర్యలు తీసుకోని మా ధోబి ఘాట్ భూమిని మాకు ఇపించి వారి నుంచి మాకు రక్షణ కల్పించాలని అనంత రూరల్ మండలం ఆకుతో టపల్లి పంచాయతీకి చెందిన రజకులుప్రసాద్,ఈశ్వరయ్య, నారాయణస్వామి, అంజినేయులు, జయప్ప, ఓబిలేసు, ఆదినారాయణ, చంద్రశేఖర్,ఆదెమ్మ,ఆ దినారాయణమ్మ,గంగామ్మ తెలిపారు. గురువారం ధోబి ఘాట్ సమీపంలో ఏర్పాటు చేసిన విలేఖర్ల సమావేశంలో వారు మాట్లాడుతూ అనంత రూరల్ మండలం ఆకుతోటపల్లి పంచాయితీకి చెందిన మాకు పంచాయితీ లోని సర్వేనెంబరు 109లో 5 ఎకరాల భూమిని ధోబి ఘాట్,స్మశానం కోసం రజకులకు 1984 వ సంవత్సరంలో ఇవ్వడం జరిగిందని అప్పటి నుంచి నేటి వరకు ఆకుతోట పల్లిలోని రజకులందరు అక్కడే బట్టలు ఉతకడంతో పాటు చనిపోయిన వారిని పుడ్చడం జరుగుతుందని కాని గత రెండు సంవత్సరాల క్రితం భూ అక్రమదారులు మా ధోబి ఘాట్ భూమిని అక్రమించుకుని మా పైన దాడులు చేసి మా భూమిని అక్రమించుకుని మాకు కేవలం 10 సెంట్ల భూమిని ధోబి ఘాట్ కోసం వదలడం జరిగిందన్నారు.కాని మాకు ఇప్పుడు వదిలిన చోటు నుంచి వంక వరకు ఉన్న భూమిని రజకులకు కేటా యించి ఇవ్వాలన్నారు. రెవిన్యూ రికార్డులో ధోబి ఘాట్‌గా ఉన్నా వాటిని భూ అక్రమ దారులతో రెవిన్యూ అధికారులు చేతులు కలిపి వాటిని తొలగించడం జరిగిందని మేము భూమిలో దాదాపుగా 38 సంవత్సరాలుగా ఆ భూమిలో మేము ధోబి ఘాట్‌ను ఏర్పాటు చేసుకుని బట్టలు ఉతుకుతు జీవించడం జరుగుతుందన్నారు.ఆ భూమిని కొంత మంది అక్రమదారులు అక్రమించుకోవడం జరిగిందని మండల రెవిన్యూఅధికా రులకు ఫిర్యాదు చేసిన వారు మాకు ఇంత వరకు ఎటువంటి న్యాయం చేయాలేదన్నారు.కావున రెవిన్యూ అధికారులు మా భూమిని మాకు ఇపించి అక్రమదారుల నుంచి మాకు రక్షణ కల్పించి అక్రమదారులపై చర్యలు తీసుకోవాలని వారు జిల్లాఅధికారులను కోరారు.

విలేఖర్లతో మాట్లాడుతున్న ఆకుతోటపల్లి గ్రామ రజకులు

అక్రమణకు గురైన దొబిఘాట్ స్థలం.

నారాయణస్వామికి ఘన సన్మానం

శింగనమల, జనవరి 12 ప్రభాతవార్త

సిపిఐ నియోజకవర్గ ఇన్‌చార్జ్‌గా ఎంపికైన పి.నారాయణస్వామిని గురు వారం మండల కేంద్రంలోని సిపిఐ కార్యాలయంలో ఆ పార్టీ నేతలు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయనను పూలమాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఏపి రైతు సంఘం జిల్లాప్రధాన కార్యద ర్శిడి.చెన్నప్ప యాదవ్, నియోజకవర్గ కార్డయర్శి టి.నారాయణ స్వామి, నియోజకవర్గ అధ్యక్షులు మధుయాదవ్, చేనేత కార్మిక సంఘం నేసే మదు, ఓబులపతితదితరులు పాల్గొన్నారు.

నారాయణస్వామిని సన్మానిస్తున్న సిపిఐ నేతలు

ముఖ్యమంత్రికి సక్రమ పాలన చేతకాక అరెస్టులు

- పిడిఎఫ్ ఎంఎల్‌సి అభ్యర్థి పోతుల నాగరాజు

అనంతపురం, జనవరి 12 ప్రభాతవార్త బ్యూరో

ఉద్యోగుల సమస్యల పరిష్కరించమని ప్రజాస్వామ్య బద్ధంగా మహాత్మా గాంధీ విగ్రహం దగ్గర పిడిఎఫ్ ఎమ్మెల్సీ అభ్యర్థి పోతుల నాగరాజు దీక్షకు దిగారు. మద్దతుగా ఉద్యోగ, ఉపాధ్యాయ విద్యార్థుల సంఘాల ప్రతినిధులు, కుల సంఘాలు కూడా ఈ దీక్షలో పాల్గొనేందుకు సిద్ధంగా ఉన్నారు. కానీ ఉదయం 8 గంటలకే పోలీసులు ఇంట్లో నిర్బంధం చేసి మరల స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి మేము ఉద్యమం చేయకుండా ఉండాలి అంటే మీరు ఇచ్చిన హామీలను అమలు చేయ డం ఒక్కటే మార్గమన్నారు. మీరు చెప్పిన మాటలు మీరే తెలుసుకునేందుకు ప్రయత్నం చేయకపోతే ఇక ముఖ్యమంత్రిగా మీరు ఎందుకు అని ప్రజలు ప్రశ్నిస్తున్నారన్నారు.

నాగరాజును అరెస్టు చేస్తున్న పోలీసులు

జ్వాలాపురం శ్రీకాంత్‌కు అభినందన తెలియజేసిన శ్రేయోభిలాషులు

జ్వాలాపురం శ్రీకాంత్‌ను సన్మానిస్తున్న దృశ్యం

అనంతపురం, జనవరి 12 ప్రభాతవార్త బ్యూరో

దేవాదాయ శాఖ సలహా దారులు జ్వాలాపురం శ్రీకాంత్ పదవి బాధ్యతలు చేపట్టిన తర్వా త మొట్టమొదటి సారిగా అనంత జిల్లాకు విచ్చేసిన సందర్భంగా తన క్యాంపు కార్యాలయంలో గురువా రం పలువురు ఉన్నతాధికారులు, శ్రేయో భిలాషులు విచ్చేసి అభినం దనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ముక్తియార్; బాబు రావు, ఎం.నాగేంద్రకుమార్; శ్రీధర్, శ్రీధర్‌రెడ్డి, ధనుంజయ్, మురళీధర్, ప్రభాకర్ ఆచారి, చవ్వ మనోహర్‌రెడ్డి, పిజి సురేష్, ఎల్ఎన్.సురేష్, రాజశేఖర్, భగవాన్, మల్లికార్జున, జగన్ మోహన్, తదితరులు పాల్గొన్నారు.

ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో జాతీయ యువజన దినోత్సవం

అనంతపురం న్యూటౌన్, జనవరి 12 ప్రభాతవార్త

గురువారం స్వామి వివేకానంద 160వ జయంతిని పురస్కరించుకుని స్థానిక ఆర్ఎస్ఎస్ కార్యాలయంలో ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘం ఉమ్మడి జిల్లా శాఖ ఆధ్వర్యంలో యువజన దినోత్సవాన్ని జరపడం జరిగింది. ఈ కార్యక్రమానికి అనంతపురం జిల్లా విభాగ ప్రచారక్ శ్రీ లక్ష్మణ్‌ముఖ్య వక్తగా పాల్గొన్నారు. ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘం నాయ కులు మాట్లాడుతూ.. స్వామి వివేకానందని స్ఫూర్తిగా తీసుకుని విద్యార్థులలో దేశ భక్తి, జాతీయ భావాలు, నైతికతను పెంపొందించే విధంగా ప్రతి ఉపాధ్యాయులు ప్రయత్నించాలని కోరడం జరిగింది. స్వామి వివేకానంద భారతీ య సంస్కృతి, సాంప్రదాయాలను ప్రపంచ నలుమూలల చికాగో సభ ద్వారా తెలియజేశారని వక్తలు కొనియాడారు. ఈ సమావేశానికి ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు భాస్కరయ్య, అనంతపురం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎర్రిస్వామి, సత్యసాయి జిల్లా ప్రధాన కార్యదర్శి బి.రాజేంద్రప్రసాద్, ఉపాధ్యక్షులు హర్షవర్ధన్, మొదలగు ఉపాధ్యాయులు, యువజనలు పాల్గొన్నారు.

04ATP01_04ATP01.qxd 12-01-2023 PM 11:17 Page 1

పార్టీలు రాజకీయాలకు అతీతంగా అర్హులందరికీ సంక్షేమ ఫలాలు

- జెడ్పీ చైర్‌పర్సన్ బోయ గిరిజమ్మ, వైసీపీ యువనేత వై.ప్రణయ్‌రెడ్డి - రూ.1.35 కోట్లతో లత్తవరం తండా బీటీ రోడ్డు నిర్మాణానికి భూమిపూజ - గ్రామంలో రూ.5 లక్షల ఏర్పాటు చేసిన శుద్ధనీటి ప్లాంటు ప్రారంభోత్సవం

భూమిపూజ చేస్తున్న జెడ్పీ చైర్‌పర్సన్ బోయ గిరిజమ్మ, వైసీపీ యువనేత వై.ప్రణయ్‌రెడ్డి

శుద్ధనీటి ప్లాంటును ప్రారంభిస్తున్న జెడ్పీ చైర్‌పర్సన్, వైసీపీ యువనేత

ఉరవకొండ, జనవరి 12 ప్రభాతవార్త

రాష్ట్రంలో వైసీపీ ప్రభుత్వం అధికారంలోకివచ్చి వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి అయిన తరువాత పార్టీలు, రాజకీయాలకు అతీతం గా అర్హులందరికీ సంక్షేమ ఫలాలను అందిస్తున్నారని అనంతపురం జెడ్పీ చైర్‌పర్సన్ బోయ గిరిజమ్మ, వైసీపీ యువజన విభాగం రాష్ట్ర కార్యదర్శి వై.ప్రణయ్‌రెడ్డి పేర్కొన్నారు. మండల పరిధిలోని లత్తవరం తండా గ్రామంలో గురువారం సాయంత్రం వారు లత్తవరం తండా నుండి లత్తవరం వరకు 2.5 కిలోమీటర్ల మేర 1.35 కోట్ల రూపాయల వ్య యంతో నిర్మించనున్న బీటీ రోడ్డుకు గ్రామ సర్పంచ్ ఆర్.అన్న పూర్ణమ్మ, ఎంపీటీసీ పి.చిట్టెమ్మ, ఎంపీపీ చందా చంద్రమ్మ, జెడ్పీటీసీ ఏ.సి.పార్వ తమ్మ, వైస్ ఎంపీపీ యం.నరసింహులు తదితరులతో కలిసి భూమిపూజ చేసి పనులు ప్రారంభించారు. అనంతరం గ్రామంలో జెడ్పీ నిధులు 5 లక్షల రూపాయల వ్యయంతో నూత నంగా ఏర్పాటు చేసిన శుద్ధనీటి ప్లాంటును లాంఛనంగా ప్రారం భించారు. ఈ సందర్భంగా జెడ్పీ చైర్‌పర్సన్ బోయ గిరిజమ్మ, వైసీపీ యువ నేత వై.ప్రణయ్‌రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో నిరం తరాయంగా కొన సాగుతున్న అభివృద్ధి, సంక్షేమాన్ని చూసి జగన్‌ను ఆదరించాలని పిలుపు నిచ్చారు. వైసీపీ ప్రభుత్వం అధికార ంలోకి వచ్చిన తరువాత గ్రామాల రూపు రేఖలే మారి పోతున్నాయని అభివృద్ధి పరుగులు పెడు తోందని నాడు- నేడుతో పాఠశాలలు కార్పొరేట్, ప్రైవేటు పాఠశాలలకంటే మెరుగ్గా తయారవుతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ యం.డి. అమృత్ రాజ్, లత్తవరం తండా సర్పంచ్ పాలడుగు వంశీకృష్ణ, లత్తవరం తండా వైసీపీ నాయకులు ఆర్.నాగరాజు నాయక్ వెంకటేష్‌నాయక్ ప్రసాద్ నాయక్ వెంకోబా నాయక్, ఎర్రిస్వామి నాయక్, లక్ష్మన్ననాయక్, తులసీనాయక్ తదితరులు పాల్గొన్నారు.

యువతకు స్ఫూర్తి ప్రధాత బిజెపి జిల్లా అధ్యక్షులు సందిరెడ్డి శ్రీనివాసులు - బిజెవైఎం ఆధ్వర్యంలో 2 కె రన్

బహుమతులను అందజేస్తున్న బిజెపి జిల్లా అధ్యక్షులు సందిరెడ్డి శ్రీనివాసులు

అనంతపురం సిటీ, జనవరి 12 ప్రభాతవార్త

యువతకు స్ఫూర్తి ప్రధాత స్వామి వివేకానంద అని బిజెపి జిల్లా అధ్యక్షులు సందిరెడ్డి శ్రీనివాసులు పేర్కొన్నారు. స్వామి వివేకానంద 160 జయంతిని పురస్కరించుకుని భారతీయ జనతా యువమోర్చ జిల్లా అధ్యక్షులు అశోక్‌రెడ్డి ఆధ్వర్యంలో నగరంలో యువతకు 2కె రన్ నిర్వహిం చారు. కార్యక్రమానికి బిజెపి జిల్లా అధ్యక్షులు సందిరెడ్డి శ్రీనివాసులు రాష్ట్ర మీడియా అధికార ప్రతినిధి వెంకటేశ్వర్‌రెడ్డి, ఇండోర్ స్టేడియం చీఫ్ కోచ్ రమణ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. స్వామి వివేకానంద ప్రపంచ వ్యాప్తంగా కొన్ని కోట్ల మందికి ఆదర్శనీయ మన్నారు. చికాగోలో స్వామి వివేకానంద మాట్లాడిన ప్రసంగం నేటికీ అన్ని దేశాల్లో చర్చిస్తుంటారన్నారు.

భారతదేశ ఔనత్యాన్ని, సంస్కృతిని, ఆచా రాలను ప్రపంచానికి తెలియజేసిన మహోన్నతవ్యక్తి స్వామి వివేకానంద అని వారు కొనియాడారు. యువ మోర్చ జిల్లా అధ్యక్షులు అశోక్‌రెడ్డి మాట్లా డు తూ.. భారతీయులు బ్రిటీ ష్ వారి చేతిలో బానిసలుగా ఉన్న సమయం లోస్వామి వివేకానంద భార తీయులం దరినీ సంకుటితం చేసి ప్రపం చ దేశాలకు భారత దేశానికి బ్రిటీష్ వారు చేస్తున్న అరాచకాలను తెలియజేశా రన్నారు. ఈ సందర్భంగా 2కె రన్‌లో ప్రతిభ కనబర్చిన యువతి, యువకులకు నగదు బహుమతితోపాటు మెడల్స్‌ను పంపిణీ చేశారు. కార్యక్రమంలో బిజెపి నేతలు లక్ష్మిదేవి, కొనకొండ్ల రాజేష్, అంజి బాబు, మల్లేశ్వరి, చంద్రకళ, మేఘనాథ్, రాజా, అశోక్‌రెడ్డి, విశాలరెడ్డి, స్వాతి తదిత రులు పాల్గొన్నారు.

భారతదేశ ఖ్యాతిని ప్రపంచ దేశాలకు చాటి చెప్పిన ఘనత వివేకానందుడిది - నగర మేయర్ మహ్మద్ వసీం

అనంతపురం, జనవరి 12 ప్రభాతవార్త

భారతదేశ ఖ్యాతిని ప్రపంచ దేశాలకు చాటి చెప్పిన ఘనత వివేకానందుడిదని నగర మేయర్ మహ్మద్ వసీం పేర్కొన్నారు. స్వామి వివేకానంద జయంతిని పురస్కరించుకుని నగర పాలక సంస్థ కార్యాల యంలోని మేయర్ ఛాంబర్‌లో గురువారం స్వామి వివేకానంద చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో మేయర్‌తోపాటు డిప్యూటీ మేయర్లు కొగటం విజయభాస్కర్‌రెడ్డి, వాసంతి సాహిత్ యలు పాల్గొని మాట్లాడుతూ.. పేద ప్రజలకు సేవ చేస్తే భగవంతుని సేవ చేసినట్లు అని స్వామి వివేకానంద చూపిన మార్గంలో ప్రతి ఒక్కరూ నడవాలన్నారు. అతి చిన్న వయస్సులోనే ప్రపంచ వ్యాప్తంగా గుర్తింపు పొందిన మహనీ యుడు స్వామి వివేకానంద అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ రమణారెడ్డి, డిప్యూటీ కమిషనర్‌సావిత్రి, కార్పోరేటర్లు కమల్ భూషణ్, అనిల్ కుమార్‌రెడ్డి, బాలాం జినేయులు, మునిశేఖర్, సైఫుల్లా బేగ్, నరసిం హులు, బాబా ఫకృద్దీన్, చంద్రమోహన్‌రెడ్డి, దుర్గాదేవి, శ్రీనివాసులు, కార్యదర్శి సంగం శ్రీనివాస్, డీఈ నరసింహులు, నాయకులు రవి, గంగాధర్ తదిత రులు పాల్గొన్నారు.

స్వామివివేకానంద చిత్రపటానికి నివాళులు అర్పిస్తున్న దృశ్యం

ప్రభాకర్ చౌదరి రాజీవ్ కాలనీ దత్తత ఒట్టిమాటలే..

- ఎమ్మెల్యే అనంత ఆధ్వర్యంలోనే పంచాయితీ అభివృద్ధి - ప్రజలు మరిచి పోతారని ప్రభాకర్‌చౌదరి నాటకాలు - రాజీవ్ కాలనీ సర్పంచు ఆశాబీ విమర్శలు

మాట్లాడుతున్న రాజీవ్ కాలనీ సర్పంచు ఆశాబీ

అనంతపురం సిటీ, జనవరి 12 ప్రభాతవార్త

అర్బన్ నియోజకవర్గ పరిధిలోని రాజీవ్ కాలనీ పంచాయితీని దత్తత తీసుకుని అభివృద్ధి చేసినట్లు మాజీ ఎమ్మెల్యే ప్రభాకర్‌చౌదరి చెబుతున్నారని ఒట్టిమాటలే అని రాజీవ్ కాలనీ సర్పంచు ఆశాబీ పేర్కొన్నారు. జిల్లా వైకాపా కార్యాలయంలో ఆమె మాజీ సర్పంచు హుస్సేన్, వైసీపీ నాయకులు పసలూరు ఓబులేసులతో కలిసి గురువారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఐదేళ్లు ఎమ్మెల్యేగా కొనసాగిన ప్రభాకర్ చౌదరి రాజీవ్ కాలనీని దత్తత తీసుకున్నామని మాటలకే పరిమితం అయ్యారు తప్పా అభివృద్ధి ఏ మాత్రం చేయలేక పోయారన్నారు. ఐదేళ్ల పాలనలో ఒక్క కాలువ, రోడ్డుకూడా వేయలేదని విమర్శించారు. అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి మూడున్నరేళ్ల పాలనలోనూ గతంలో ఎంపిగా ఉన్న సమయంలోనూ పంచాయితీలో కోట్లాది రూపాయలతో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారని వివరించారు.

అంతేకాకుండా రాజీవ్ కాలనీ బ్రిడ్జి నిర్మాణా నికి రూ.3.30 కోట్లు అవసరం కాగా కేవలం 1.70 కోట్లు మాత్రమే ప్రభాకర్‌చౌదరి మంజూరు చేయించి పిల్లలర్లకే పరిమితం చేశారన్నారు. అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి ఎమ్మెల్యే కాగానే ముఖ్యమంత్రి దృష్టికి సమస్యను తీసుకెళ్లి మిగిలిన నిధులను విడుదల చేయించి బ్రిడ్జి నిర్మాణాన్ని పూర్తి చేయించారన్నారు. పంచాయితీ ప్రజలు కూడా స్వచ్ఛం దంగా సహకరించి రోడ్డు నిర్మాణానికి ఇల్లు కోల్పోయిన అభివృద్ధి కోసం అండగా నిలిచారన్నారు. మాజీ సర్పంచు హుస్సేన్ మాట్లాడుతూ.. రెండు కాలనీలతో తొలుత రాజీవ్ కాలనీ ఏర్పడిందని, తొలి సర్పం చుగార కాలనీ ఎన్నికైందన్నారు. నేడు 14 కాలనీ లతో పంచాయితీ కొనసాగుతోందని, ప్రతి కాలనీలోనూ నేడు ఎమ్మెల్యే సహకారంతో రోడ్లు, డ్రైనేజీలు, సచివాలయ భవనాలు, ఆరోగ్య కేంద్రాలు వంటి అభివృద్ధి కార్యక్రమాలు వేగవంతంగా జరుగుతున్నాయన్నారు. అంతేకాకుం డా మరాఠీ కాలనీ నిర్మించనని చెబుతు న్నారని వాస్తవానికి తాను సర్పంచుగా ఉన్న సమయంలోనే మరాఠీ కాలనీకి స్థల సకరణ చేపట్టడం జరిగిందన్నారు. కేవలం ప్రజలు మరిచి పోతారన్న భావనతోనే ప్రభాకర్‌చౌదరి ఆరాట పడుతూ చేయని అభివృద్ధిని చేశానని పదే పదే చెబుకుంటున్నారన్నారు. ఎన్ని అసత్య ప్రచారాలు చేసినా ప్రజలు నమ్మే ప్రసక్తే లేదని, రాజీవ్ కాలనీ పంచాయితీ ప్రజలు అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి వెంట నడుస్తారని వారు స్పష్టం చేశారు. సమావేశంలో వైసీపీ నేతల దౌలా, రహిం, లక్ష్మినరసింహా తదితరులు పాల్గొన్నారు.

హనుమాన్ దేవాలయంలో హైకోర్టు జడ్జి ప్రత్యేక పూజలు

హై కోర్టు జడ్జి సుజాతను సత్కరిస్తున్న దృశ్యం

శ్రీసత్యసాయిజిల్లా(వైద్యం), జనవరి 12, ప్రభాతవార్త

రాష్ట్ర హైకోర్టు జడ్జి వి.సుజాత ప్రముఖ ఆధ్యాత్మిక కేంద్రమైన పుట్టపర్తి ప్రశాంతినిల యంలో గురువారం భగవాన్ సత్యసాయి బాబా మహా సమా ధిని దర్శించుకున్న అనంతరం పుట్టపర్తిలోని పురాతనమైన హనుమాన్ దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక బిజెపినాయకులు ఆమెను పూలమాలలు, దుశ్శాలువతో సత్కరించి, నూతనంగా ఏర్పడిన సత్యసాయి జిల్లాలో జిల్లా కోర్టును ఏర్పాటు చేయాలని, అందుకు చొరవ చూపుతూ ప్రభుత్వానికి సిఫార్సు చేయాలని ఆమెను కోరగా, స్పందించిన రాష్ట్ర హైకోర్టు జడ్జి ప్రభుత్వానికి తమ వైపు నుండి సూచనలు అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక బిజెపి నాయకులు పాల్గొన్నారు.

పేదల పెన్నిధి ప్రభాకర్ చౌదరి

మాట్లాడుతున్న టీడీపీ నాయకలు

అనంతపురం అర్బన్, జనవరి 12 ప్రభాతవార్త

పేదల పెన్నిధి మాజీ శాసనసభ్యులు ప్రభాకర్ చౌదరి అని రాజీవ్ కాలనీ తెలుగు దేశం పార్టీ నాయ కులు ఇన్ చార్జ్ నబి రసూల్, గౌరవా ధ్యక్షులు సాధిక్‌భా య్, ఉపాధ్యక్షులు కృష్ణ మూర్తి, కన్వీనర్ అశోక్, ప్రధాన కార్యదర్శి రామాంజి పేర్కొ న్నారు. గురువారం అనంతపురం తెలుగు దేశం పార్టీ అర్బన్ కార్యాల యంలో మీడియా సమావేశంలో మాట్లాడుతూ.. వైసీపీ నాయకులు పూర్తిగా తెలుసుకుని మాట్లాడాన్నారు. రాజీవ్ కాలనీ బ్రిడ్జి ఎవరు నిర్మించారో తెలుసు కో వాలన్నారు. గతంలో వంకలు వరదలు వస్తే నెలల తరబడి పోవడానికి దారి లేకుండా ఉండేదన్నారు. రాజీవ్ కాలనీ అంతా రోడ్లు, ఐమాక్స్ లైట్లు, ప్రియాంక నగర్‌లో వాటర్ ట్యాంకు, పార్కు వెనుక నీటి వసతి కోసం చెక్ డ్యాం, రామయ్య కాలనీలో రోడ్లు కరెంటు, సైడ్‌కాలువలు నిర్మించారన్నారు. పొట్టి శ్రీరాములుకాలనీ సంబంధం లేదని అంటున్నారని గతంలో ఇచ్చిన పట్టాలు ఒకరి పేరు చెప్పి మరొకరు తీసుకున్నారని, ప్రభాకర్ చౌదరి 800 మందికి పట్టాలు ఇచ్చి ఇల్లు కట్టించారని పేర్కొన్నారు. ఇటీవల కాలంలో రోడ్డుకు పోయిన ఇల్లు మీరే కట్టించి మంచి పేరు తెచ్చుకోవాలని హితవు పలికారు. నారాయణపురం పంచాయితీ పరిధిలో పూర్తి స్థాయిలో అభివృద్ధి పనులు చేసి అభివృద్ధికి పాటుపడిన ఘనత చౌదరిదే అన్నారు. ఈ నాలుగు సంవత్సరాల కాలంలో మీరు చేసిన అభివృద్ధి ఏమి లేదని, ప్రజలకు అంత తెలుసని పేర్కొన్నారు. కార్యక్రమంలో మహిళా అధ్యక్షురాలు శశికళ, ప్రధాన కార్యదర్శి శోభ, మహిళా కార్యదర్శి సుధ పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి రాతిదూళం లాగుడు పోటీలకు సర్వం సిద్ధం

- ఉమ్మడి మధన్‌మోహన్‌రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాట్లు పూర్తి

ఏర్పాట్లను పరిశీలిస్తున్న ఉమ్మడి మధన్‌మోహన్‌రెడ్డి

అనంతపురం సిటీ, జనవరి 11 ప్రభాతవార్త

అర్బన్ నియోజకవర్గ పరిధిలోని నారాయణపురం పంచాయితీలో రాష్ట్రస్థాయి ఒంగోళుజాతి ఎడ్ల బండ లాగుడు పోటీలకు సర్వం సిద్ధమైంది. నారాయణ పురంపంచాయితీలో ప్రతియేటా సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకుని ఏర్పాటు చేసిన నాయకులు ఉమ్మడి మధన్‌మోహన్‌రెడ్డి ఆధ్వర్యంలో మన ఊరు మన సంక్రాంతి కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున నిర్వహించడం జరుగుతోంది. అందులోభాగంగా ఈ నెల 14, 15 తేదీలలో ఒంగోళు జాతి ఎడ్ల బండ్ల లాగుడు ప్రదర్శనను పెద్ద ఎత్తున నిర్వహించనున్నారు. రాష్ట్ర స్థాయి నుంచి రెండు కేటగిరిలలో ఎడ్డుల బండ లాగుడు పోటీలకు తరలి రానున్నాయి.

ఇప్పటికే రెండు విభాగాలకు సంబంధించి దాదాపు 40 మంది దాకా ఔత్సాహికులు పోటీలలో పాల్గొనేందుకు పేర్లను నమోదు చేసుకున్నా రు. ఈ ప్రదర్శనకు సంబంధించి అవసరమైన బండ్లను ఉమ్మడి మధన్‌మోహన్‌రెడ్డి మిత్రబృందం ఆధ్వర్యంలో వేగవంతంగా నిర్వహిస్తు న్నారు. ఈ పోటీలలో విజేతలకు మొదటి విజేతకు యూనికార్న్‌బైక్, రెండో బహుమతి రూ.1.20 లక్షలు, 3వ బహుమతి రూ.లక్ష అందించనున్నారు. అదే విధంగా సీనియర్ ఎడ్డుల బండ లాగుడు పోటీల్లో మొదటి బహుమతి రాయల్ ఎన్‌ఫీల్డ్ బుల్లెట్, రెండవ బహుమతి రూ.2లక్షల నగదు, మూడవ బహుమతి రూ. 1.50 లక్షలు, 4వ బహుమ తి రూ.1.25 లక్షలు, 5వ బహుమతి రూ.లక్ష అందించనున్నట్లు నిర్వహకులు ఉమ్మడి మధన్‌మోహన్‌రెడ్డి పేర్కొ న్నారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకటామిరెడ్డి రాష్ట్ర షాప్ చైర్మన్ అధ్యక్షులు బైరెడ్డి సిద్దారెడ్డి హాజరు కానున్నట్లు ఆయన పేర్కొన్నారు. అదే విధంగా 13న నారాయణపురం పంచాయితీ పరిధిలోని మహిళలకు ముగ్గుల పోటీలను నిర్వహించడం జరుగుతుందన్నారు. ముగ్గుల పోటీలలో మొదటి బహుమతి 12 గ్రాముల బంగారు చైను, రెండవ బహుమతి, 8 గ్రాముల బంగారు ఉంగరం, 3వ బహుమతి వాషింగ్ మషన్‌తోపాటు 10 మందికి పలు బహుమతులను అందించడం జరుగుతుందన్నారు. నియోజకవర్గ ప్రజలు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

ఎన్టీఆర్ శత జయంతి సందర్భంగా మెగా రక్తదాన శిభిరం

టీడీపీ కదిరి నియోజకవర్గ ఇన్‌చార్జ్ కందికుంట

సమావేశంలో మాట్లాడుతున్న కందికుంట

కదిరి, జనవరి 12 ప్రభాతవార్త

తెలుగు దేశం పార్టీ వ్యవస్థాపకుడు, మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు శత జయంతి ఉత్సవాల్లో భాగంగా అలాగే 27వ వర్ధంతి సందర్భంగా జనవరి 18వ తేదిన మెగా వైద్య శిభిరాన్ని నిర్వహిస్తున్నట్లు మాజీ ఎమ్మెల్యే, టిడిపి నియోజకవర్గ ఇన్‌చార్జ్ కందికుంట వెంకట ప్రసాద్ తెలిపారు. ఈ సందర్భంగా గురువారం విలేకర్ల సమావేశాన్ని ఏర్పాటు చేసి ఆయన మాట్లాడుతూ.. కదిరి పట్టణంలోని తేరుబజారులోని వీధిలో ఆర్య వైశ్య కళ్యాణమండపంలో మెగా రక్తదాన శిభిరాన్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ రక్తదాన శిభిరంలో నియోజకవర్గ ప్రజలు, తెలుగు దేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, కుటుంబ సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ శిభిరంలోనే తెలుగు దేశం కుటుంబ సభ్యులతో వచ్చే సార్వత్రిక ఎన్నికల భవిష్యత ప్రణాళికను చర్చించడం జరుగుతుందన్నారు. కావున ఈ రక్తదాన శిభిరాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

స్వామి వివేకానంద 161వ జయంతి వేడుకలు

స్వామి వివేకానంద జయంతి వేడుకలను నిర్వహిస్తున్న దృశ్యం

అనంతపురం అర్బన్, జనవరి 12 ప్రభాతవార్త

స్వామి వివేకానంద 161వ జయంతి సందర్భంగా హరి హర నగర్ 27వ డివిజన్ లోని వివేకానంద పార్కులోని వివేకానంద విగ్రహంకు రాష్ట్ర కారయర్శి ఆదినారాయణ, దేవళ్ల మురళీ, జిల్లా అధికా రప్రతినిధులు సరిపూటి రమ ణ, నారాయ ణస్వామి యాద వ్, రాష్ట్ర నాయకులు గంజినాగరాజు, ముక్తియార్, జిల్లా తెలుగు యువత ప్రధాన కార్యదర్శి సుధాకర్ యాదవ్, సరిపూటి శ్రీకాంత్ గంగవరం బుజ్జి, రజాక్, రవిచౌదరి బోయ రాము హొన్నూరు బిటెక్ దాదు, బోయ శ్రీనివాసులు తదితరులు పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లా డుతూ.. ఉక్కునరాలు ఇనుపకండ రాలతో బలం యువత ఉన్నటువంటి దేశం మనది అందువలన మనం మనశక్తిని దేశం కోసం ధారపోయాలి, వంద మందిలో ఒక్కడిగా కాకుండా మనకంటూ ఒక ప్రత్యేక స్థానం కలిగిఉండాలన్నారు. చికాగో సభలో తన వాక్‌చాతుర్యంతో మంత్రముగ్ధులను చేసి భారతదేశ: యొక్క గొప్పదనాన్ని దిశదశల చాటి చెప్పారన్నారు. మహానీయులను ఎల్లవేళలా స్మరించుకుంటూ వారి ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలిన్నారు.

అక్రమంగా కర్ణాటకకు తరలిస్తున్న ప్రజా పంపిణీ బియ్యం 302 క్వింటాళ్ల పట్టివేత

పట్టుకున్న బియ్యం లారీలు

అనంతపురం క్రైం, జనవరి 12 ప్రభాతవార్త

అక్రమంగా సేకరించి కర్ణాటకకు తరలిస్తున్న 302 క్వింటాళ్ల ప్రజా పంపిణీ బియ్యం లారీను పట్టుకున్నట్లు పోలీసులు తెలియజేశారు. వివరాల మేకు అక్రమ రవాణాకు పాల్పడుతున్న టాటా మోటార్స్ లారీ నెం.ఎపి21టిఇ-4969, టాటా జెనాన్ ఆర్‌ఎక్స్ పికప్ నెం.ఎపి02-టిసి9292 డ్రైవర్‌లను అనంతపురం విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు పట్టుకుని గుత్తి పోలీసులకు అప్పగించారు. జిల్లా విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్ మెంట్ ఇన్‌చార్జ్ ఎస్పీ తిరుమలేశ్వర్‌రెడ్డి ఆదేశాల మేరకు అనంతపురం వి అండ్ ఇ డిఎస్పీ జి.వీర రాఘవరెడ్డి పర్యవనక్షణలో సిఐ వి.వెంకటరమణ, డిసిటిఓ విజయలక్ష్మి, సిబ్బంది, కంబక్క, సిఎస్‌డిటి గుత్తి మండలంలు పక్కా రాబడిన సమాచారంతో గురువారం గుత్తి మండలం బసినేపల్లి క్రాస్ వద్ద దాడులు నిర్వహించి వాహనాలను పట్టుకుని సీజ్ చేయడం జరిగింది. ఎం.శ్రీనివాసులు (32) ఎస్/ఆఫ్ ఎం.యల్లప్ప, ప్యాపిలి (ఎం), నంద్యాల జిల్లాను డ్రైవర్‌గా, యు.నరసిం హులు (25) సన్/ఆఫ్‌యు.నారాయణస్వామి యాడికి (విఅండ్‌ఎం)ను డ్రైవర్ అండ్ 2వ వాహన యజమాని, 3 బాచుపల్లి రామచంద్ర అలియాజ్ సిద్దపు రామచంద్ర సన్/ ఆఫ్ ఎస్.వన్నూరప్ప, కరిడికొండ, గుత్తి మండల ంను బియ్యం యజమానిగా, వడ్డే నాగరాజు ప్యాపిలి(ఎం), నంద్యాల జిల్లా మొదటి వాహన యజమానిగా గుర్తిం చడమైంది. గుత్తి, యాడికి పరిసర ప్రాంతాలకు చెందిన కార్డు హోల్డర్ల నుంచి తక్కువ ధరకు ప్రజా పంపిణీ బియ్య ంను సేకరించి బంగారుపేట, కర్ణాటక రాష్ట్రంలోని బ్లాక్ మార్కెట్‌లో అధిక ధరలకు విక్రయించాలనే ఉద్దేశ్యంతో అక్రమంగా తరలిస్తున్నట్లు విచారణలో తేలింది. ఇసి చట్టం 1955లోని 6(ఎ) ప్రకారం తదుపరి అవసరమైన చర్యలు తీసుకోవడం కోసం పైన పేర్కొన్ననలుగురు నింధితులపై క్రిమినల్ కేసులు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.

నవోదయలో ఆరో తరగతికి దరఖాస్తులు ఆహ్వానం

అనంతపురం న్యూటౌన్, జనవరి 12 ప్రభాతవార్త

నవోదయ విద్యాలయ సమితిలో ఆరో తరగతి ప్రవేశంకొరకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు అనంతపురం డిఇఓ ఎం.వెంకటకృష్ణారెడ్డి, ఏసి గోవింద నాయక్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎన్‌విఎస్ వెబ్‌సైట్‌ని యాక్సెస్ చేయడం ద్వారా ఆన్‌లైన్ దరఖాస్తులను సమర్పించవచ్చన్నారు. జెఎన్‌విఎస్‌టి-2023 కోసం రిజిస్ట్రేషన్ రెండు దశలను కలిగి ఉంటుందని మొదట పేరు, మొబైల్ నెంబర్ నమోదు చేయాలని, రెండోసారి విద్యార్థి సమాచా రాన్ని అందించాలని, ఆధార్ రిజిస్టర్ మొబైల్ నెంబర్‌కి ఎస్ఎంఎస్ బట్వాడా చేయబడుతుందన్నారు. 5వ తరగతి చదువుతున్న విద్యార్థులు హెచ్ఎం /ప్రిన్సిపాల్ జారీ చేసిన స్టడీ సర్టిఫికెట్‌ను అప్‌లోడ్ చేయాలన్నారు. ప్రభుత్వ/ ప్రభుత్వం గుర్తింపుపొందిన పాఠశాలలో 3వ తరగతి, 4వ తరగతి ఉత్తీర్ణత సాధించి 2022/23 విద్యా సంవత్సరంలో 5వ తరగతి చదువు తున్న విద్యార్థులు, అనంతపురం జిల్లా నివాసి అయి ఉండి, 01/05/2011 నుంచి 30/04/2013 మధ్య జన్మించినవారు దరఖాస్తులకు అర్హులన్నారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఎస్‌సి/ ఎస్‌టి/ఓబిసి /దివ్యాంగులు/ బాలిం తలకు ప్రవేశంలో రిజర్వేషన్లు అందించబడతాయన్నారు. దరఖాస్తులకు చివరి తేది 31/01/2023 అని, మరిన్ని వివరాల కొరకు వెబ్ సైట్‌లో సంప్ర దించా లన్నారు.